




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 2 డిసెంబర్ 2025 పేజీలు 11


## ప్రజావాణి అర్జీలకు

# తక్షణమే పరిష్కారం చూపాలి

### హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



అబిడ్స్,మేజర్‌న్యూస్: జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి తరలివచ్చి,ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని తమ ఆర్జీలను సమర్పించిన ఆర్జీలకు సంబంధించిన అధికారులు సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదివరవన్ పలని,ఈ.వెంకటా చారిలతోకల్సి ప్రజలనుంచి జిల్లా కలెక్టర్ నేరుగా వారినుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ జిల్లా అధికారులు క్షుణ్ణంగా ప్రజల ఆర్జీలను పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించేందుకు శాఖలవారిగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒకే సమస్యకోసం ఆర్జీదారులు పదే పదే ప్రజావాణికి రాకుండా చూడవల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే

మిగతా 2లో

## చందానగర్‌లో..

# భారీ అగ్నిప్రమాదం

### 50 గుడిసెలు దగ్ధం



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ భవన నిర్మాణ సంస్థ వద్ద.. కార్మికులు వేసుకున్న గుడిసెలకు అంటుకున్నాయి. అక్కడ దాదాపు 50 గుడిసెలు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాద సమయంలో గుడిసెల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.స్థానికుల సమాచారం ప్రకారం.. భవన నిర్మాణ సంస్థ సమీపంలో కార్మికులకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడిసెల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేగంగా విస్తరించిన మంటలు ఒక గుడిసె నుంచి మరో గుడిసెకు వ్యాపించడంతో కొద్ది నిమిషాల్లోనే మొత్తం ప్రాంగణం మంటలతో అల్లకల్లోలంగా మారింది.సమాచారం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదని చెప్పారు. గుడిసెల్లో వంట గ్యాస్ లీక్ కావడం కానీ, షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం అసలు కారణం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో గుడిసెల్లో నివసించే కార్మికులు తీవ్రంగా నష్టపోయారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఫిర్యాదుపై అధికారులు స్పందించాలి

### పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి సర్కిల్ ప్రధాన కార్యాలయం లో డీసీ గంగాధర్ గారు, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అధికారులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనుల పై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో అధికారులు ఉండలని తెలియచేసారు. హైదర్ నగర్ లోని భాగ్య నగర్ కాలనీ లో సెల్లర్ లో నడుపుతున్న వైన్స్ షాప్ ను తొలగించాలని, వైన్స్ షాప్ వలన కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. సెల్లర్ లో నడుపుతున్న వైన్స్ షాప్ పై చర్యలు తీసుకోవాలని పలు మార్లు కాలనీ వాసులు విన్నపించుకోగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని కాలనీ వాసులు ఈ రోజు నా దృష్టి కి ,కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా ప్రజావాణి కి కాలనీ వాసులతో కలిసి ప్రజావాణి కి రావడం జరిగినది అనిపి తెలియచేశారు. సెల్లార్ లో నడుపుతున్న వైన్స్ షాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఇ చిన్నా రెడ్డి, ఈఈ గోవర్ధన్, జోనల్ సిటీ ప్లానర్ తులసి రామ్, ఏసిపి జిషన్ నాయకులు చంద్రకాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# సందీప్‌రెడ్డిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అగ్రవర్ణాలకు తగిన గుణపాఠం చెప్పాలి
- జనరల్ స్థానాలలో బిసిలు పోటీ చేయాలి
- రాష్ట్రంలో బిసిలపై యాదవులపై దాడులు జరుగుతున్నాయి
- బిపి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్రంలో అగ్రవర్ణాల దౌర్జన్యం రోజు రోజుకు పెరిగిపోతుందని, రాష్ట్రంలో బిసిలపై ముఖ్యంగా యాదవులపై రాజకీయ దాడులు జరుగుతున్నాయని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. నల్లగొండ జిల్లాలోని నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎల్లమ్మగూడెం లో బిసి యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తే మంత్రి కోమటిరెడ్డి అనుచరుడు ఊట్కూరి సందీప్‌రెడ్డి అనే వ్యక్తి బిసిల ఎదుగుదలను ఓర్వలేక సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి చిత్ర హింసలకు గురి చేయడం హేయమైన చర్య అని, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు దాటినా కూడా బడుడులపై దాడులు జరగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రభుత్వం స్పందించి నిందితుడు సందీప్‌రెడ్డిపై తక్షనమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బిసిలకు న్యాయం చేసే దిశగా ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాదిగా బిసిలను మోసం చేస్తు పబ్బం గడుపుతుందన్నారు. స్తానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని తుంగలో తొక్కిందన్నారు. జనరల్ స్థానాలలో బిసిలు, ముఖ్యంగా యాదవులు పోటీ చేయాలన్నారు. బహుజన కులాల మధ్య ఓటు బదలాయింపు జరగాలన్నారు. ఓటు హక్కు ద్వారానే అగ్రవర్ణ నాయకులకు తగిన బుద్ది చెప్పాలని ఈ సందర్జభంగా డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ పిలుపునిచ్చారు.

## యుపిఎస్‌సి–ఈ.పి.ఎఫ్.ఓ. పరీక్ష నిర్వాహణ విజయవంతంగా పూర్తి–డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః యు.పి.ఎస్.సి.,ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి సంబంధిత అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఆన్‌లైన్ డీ–బ్రీఫింగ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆదివారం జరిగిన యు.పి.ఎస్.సి.,ఈ.పి.ఎఫ్.ఓ. పరీక్ష నిర్వహణపై వెన్యూ సూపర్‌వైజర్లు,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్లు ,సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో పరీక్షల నిర్వహణ తీరు,ప్రతి అంశాన్ని క్లుప్తంగా సమీక్షించారు. తదుపరి ఈ పరీక్ష స్టేట్ అబ్జర్వర్ స్వప్న పరీక్ష నిర్వహణ తేదిన కేంద్రాలను సందర్శించడం జరిగిందని, ప్రతి కేంద్రంలో పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడంతో సంతోషంను వ్యక్తంచేసి అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో యుపిఎస్‌సి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ముకుల్, ఏ.సి.పి. యాకుబ్‌రెడ్డి, డి.టి. మహ్మద్ రహీం,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధే ధ్యేయం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు.అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సమస్యలను స్వయంగా పరిశీలించినట్లు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎమ్మెల్యే అరెకపూడి సహకారంతో దశలవారిగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులను, సీసీ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర తాగునీటి వసతిని మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.కాలనీలో ఆహ్లాదకరమైన, శుభ్రమైన వాతావరణం కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారిగా పూర్తి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు.



మియాపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీల గార్డెన్ కాలనీ అధ్యక్షుడు ఫణికుమార్, అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, విశ్వనాథ్, జగదీష్, జస్వంత్, ప్రసాద్, కేశవ్ ప్రసాద్, బుచ్చయ్య, శ్వేత, శాంతి ప్రియ, చేతన్, గోపాల్, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



వివేకానంద నగర్,మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కమల ప్రసన్న నగర్ కాలనీలో రూ. 8,00,000/- (ఎనిమిది లక్షలు) అంచనా వ్యయంతో ఎమ్మెల్యే ఎస్ఎన్ డిపి నిధుల ద్వారా నిర్మించిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి రూ. 8,00,000/- మంజూరు చేయించామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం ఎంతో సంతోషకరమని తెలిపారు. కాలనీ అభివృద్ధికి కమ్యూనిటీ హాల్‌ను వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశాలు, చిన్న చిన్న కార్యక్రమాలు, జన్మదిన వేడుకల కోసం ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ మరియు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం పై ఎమ్మెల్యే గాంధీ అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థో, డెర్మటాలజీ, నేత్ర, న్యూరాలజీ, ఈఎన్ టి తదితర విభాగాల వైద్యులు పాల్గొని ఉచిత పరీక్షలు, 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ , ఎక్స్‌రే, దంత, కంటి పరీక్షలు, అర్హులకు ఉచిత కళ్లజోడులు, ఉచిత మందులు అందించడం అభినందనీయం అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, కాలనీ వాసులు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపాలి

**మొదటి పేజి తరువాయి :** ప్రజావాణి ముఖ్య ఉద్దేశ్యమని, విన్నపాలను వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు. దివ్యాంగులు ,వయో వృద్ధుల వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని,ప్రజావాణి కార్యక్ర మంలో అధికారులు తప్పక పాల్గొనాలని ఆమె సూచిం చారు. సి.ఎం. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించి,పెండింగ్‌లోఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని సారించి,సత్వరమే పరిష్కరించాలని ఆమె తెలిపారు. జిల్లాలో నివసిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి,త్వరితగతిన పరిష్కరించి,ఫైళ్లు పెండింగ్‌లో లేకుండ చూడాలని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో హౌజింగ్ శాఖకు 133,డబుల్ బెడ్ రూమ్‌లకోసం 37,ఇందిరమ్మ ఇళ్ళకు 96,పెన్షన్లకోసం8,రెవెన్యూ,46 ఇతర శాఖలు 31 కల్పి మొత్తం 218 ఆర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్, దివ్యాంగ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్,ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు ప్రవీణ్,జి. ఆశన్న,ఇలియాస్ ,కోటాజీ,జి.ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కుమార్,కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి,జిల్లా సర్వే అధికారి ఏ. శ్రీరామ్‌తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌లను దొంగిలిస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః పార్కింగ్ చేసిన ప్రాంతాలనుంచి చాకచక్యంగా ద్విచక్రవాహనాలను దొంగిలించి తప్పించుకుని తిరుగుతున్న ఓ నిందితుడిని అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి,నిందితుడినుంచి ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీన ం చేసుకున్నట్లు సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. మట్టయ్య పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....గత నెల 12వ తేదిన ఛత్రీనాక ప్రాంతానికి చెందిన మంగా మణిదీప్ తమ దగ్గర బంధువు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో,అతన్ని చూసేందుకు ఉస్మానియా ఆసుపత్రి దోభిఘాట్‌లోని పార్కింగ్ ప్రక్కనగల ఖాళీ స్థలంలో తన ఫ్యాషన్ ప్రో బైక్‌ను పార్క్‌చేసి వెళ్ళినట్లు ఏ.సి.పి. తెలిపారు. అతని బంధువును ఆసుపత్రిలోని కులీకుతుబ్ షా బిల్డింగ్ నాల్గవ అంతస్తులోగల ఆర్థో వార్డులో పలకరించి, తిరిగి పార్క్ చేసిన బైక్ వద్దకు రాగా, అక్కడ బైక్ మాయం కావడంతో, బాధితుడు వెంటనే అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కేసును రిజిస్టర్ చేసుకున్న అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ సునావత్ రవి ఆధ్వర్యంలో బైక్‌ను దొంగిలించిన నిందితుడికోసం ముమ్మరంగా విచారించగా,ఏట్టకేలకు మహబూబ్‌నగర్ జిల్లా దేవర్‌కద్రలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కుర్వ నరేష్ (29) సోమవారం అనుమానస్పదంగా తిరుగుతుండగా, తమ పోలీసులు అతన్ని పట్టుకుని,విచారించడగా, చేసిన నేరాలను పోలీసులముందు ఒప్పుకోవడంతో, అతన్ని అరెస్టు చేసి,అతనివద్దనుంచి ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ సునావత్ రవి పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి. రవి కిరణ్ ఆధ్వర్యంలో,డి.ఎస్.ఐ. వి. నరేందర్‌రెడ్డి,క్రైమ్ టీమ్ హెచ్.సి. శ్రీకాంత్ బిడ్లా,పి.సి.లు జె. జితేందర్,మహ్మద్ సులేమాన్, జి. శ్రీకాంత్,విశాల్‌కుమార్‌లు ఈ కేసును ఛేధించడంలో కీలక పాత్రను పోషించారు.

## డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: డివిజన్‌లోని మధుర నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తు నిర్మాణ దశలో ఉండగా కార్పొరేటర్ సామల హేమ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మేడిబావి శాఖ గ్రౌండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమసయలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసి ఏ.ఈ. కౌశిక్, బిఆర్ఎస్ నాయకులు శైలెందర్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష తొలగిపోతేనే ఎయిడ్స్ నియంత్రణ, హెచ్ఐవీపై అవగాహన అవసరం




- ముఖ్య అతిథిగా డా. అనురాధ జాయింట్ డైరెక్టర్ తెలంగాణ సార్క్
- కామినేని ఏఆర్టీ సెంటర్లో ఉచితంగా మందుల పంపిణీ
- ఎయిడ్స్ డే అవగాహన నడకలో వైద్యుల వెల్లడి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎయిడ్స్ అనేది చాపకింద నీరులా విస్తరిస్తున్న ప్రమాదకరమన వ్యాధి. అయితే, తగిన అవగాహన ఉంటే దాన్ని నియంత్రించడం సాధ్యమవుతుందని డా. అనురాధ జాయింట్ డైరెక్టర్ తెలంగాణ సార్క్ (సైంటిఫిక్ అండ్ అప్లైడ్ రీసెర్చ్ సెంటర్) తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా నడక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పలువురు వైద్యులు, వైద్యవిద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, సామాన్య ప్రజలు.. మొత్తం 300 మందితో అవగాహన నడక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అందరూ ప్లకార్డులు పట్టుకుని, హెచ్ఐవీ/ఎయిడ్స్ గురించి అందరికీ అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర మాట్లాడుతూ, "దేశంలో 24 లక్షల మందికి హెచ్ఐవీ ఉంది. తెలంగాణలో 1.4 లక్షల మందికి హెచ్ఐవీ ఉంది. వీరిలో సగం మంది పురుషులు, సగం మంది మహిళలు ఉన్నారు. చాలామంది పరీక్షలు చేయించుకోవడంతో పిల్లల్లో కూడా పాజిటివ్ కనపడుతోంది. ఇలాంటి కేసులు చాలావరకు తల్లిదండ్రుల నుంచి సంక్రమిస్తాయి. ఏమాత్రం లక్షణాలు కనిపించినా, తరచు జ్వరం వస్తున్నా, ఆహారం తీసుకున్నా సరే నీరసంగా ఉంటున్నా వైద్యుల వద్దకు వెళ్లి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. హెచ్ఐవీ సోకిందన్నంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదు. గుర్తించిన కేసులను ముందుగా ఐసీటీసీ సెంటర్లో రిజిస్టర్ చేయించుకోవాలి. ఎల్బీనగర్ పరిసర ప్రాంత వాసులకు సమీపంలో వనస్థలిపురంలో ఒక ఐసీటీసీ సెంటర్ ఉంది. పీపీపీ పద్ధతిలో ఏఆర్టీ సెంటర్ కామినేనిలో ఉంది. ఇది 2022లో స్థాపించారు. ఇది ఫంక్షనల్ ఐసీటీసీ సెంటర్. ఇందులో యాంటీ రెట్రోవైరల్ మందులను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తారు. ఇక్కడ కాకుండా ఇంకా నగర పరిధిలో గాంధీ, ఉస్మానియా, చెస్ట్ ఆస్పత్రిలో కూడా ఉన్నాయి. కామినేని ఎఫ్ఐసీటీసీలో ఇప్పటివరకు 1200 మంది రిజిస్టర్ అయి ఉన్నారు. దాదాపు రోజుకు 35-40 మంది వరకు వచ్చి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న మందులు తీసుకుంటారు. నిజానికి రాష్ట్రంలోని ప్రతి వైద్య కళాశాలలో ఒక ఏఆర్టీ సెంటర్ ఉండాలి. అప్పుడు అందరికీ చికిత్స అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతానికి హైదరాబాద్లో పెద్దసంఖ్యలో రోగులను చూస్తూ, ఎప్పటికప్పుడు తగిన పరీక్షలు చేస్తూ, ప్రతినెలా ఫాలో అప్ చేసుకుంటూ, వారికి మందులు ఇస్తున్నది కామినేని పీపీపీ ఏఆర్టీ సెంటర్ మాత్రమే. ఇక్కడ కేవలం మందులు ఇవ్వడమే కాక.. మహిళలు, ట్రాన్స్జెండర్లు, ఇతరులకు అవగాహన తెప్పించి హెచ్ఐవీ రాకుండా జాగ్రత్తలు చెబుతున్నాం. నిపుణుల కన్సల్టేషన్ కావాలి" అని తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ఎం.స్వామి మాట్లాడుతూ, "హెచ్ఐవీ రోగుల విషయంలో ఇప్పటికీ మన సమాజంలో వివక్ష కొనసాగుతోంది. దీన్ని అరికట్టాలంటే విస్తృత ప్రచారం అవసరం. ఇంకా చెప్పాలంటే అసలు హెచ్ఐవీ రోగులను తాము చూడబోమని, చికిత్స అందించేది లేదనే వైద్యులూ కొంతమంది ఉన్నారు. అలా కాకుండా అందరూ అందరినీ చూడాలనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది" అని చెప్పారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అంజయ్య కనుసాలి మాట్లాడుతూ, "హెచ్ఐవీ రకరకాలుగా వ్యాపిస్తుంది. అరక్షిత శృంగారం ద్వారాను, రక్తమార్పిడి చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోయినా.. ఇలా ఎలాగైనా సోకే అవకాశం ఉంటుంది. మనకు తెలిసినంత మేర జాగ్రత్తలు తీసుకుంటే దాని బారిన పడకుండా ఉండచ్చు. ఒకవేళ హెచ్ఐవీ సోకినట్లు పరీక్షల్లో తేలినా భయపడాల్సిన అవసరం లేదు. యాంటీ రెట్రోవైరల్ మందులను ప్రభుత్వం అందిస్తోంది. మా ఏఆర్టీ సెంటర్లో నమోదుచేసుకుని, ఎప్పటికప్పుడు ఆ మందులు తీసుకుంటే సరిపోతుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్గనైజింగ్ ఛైర్పర్సన్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ శ్యాంసుందర్, ప్రిన్సిపాల్ డా. సుధీర్ బాబు పడుగుల్, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ జె.హరికృష్ణ, కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్, ఏఆర్టీ సెంటర్ సీఎంఓ డాక్టర్ పెద్ది రామకృష్ణ, ప్రొఫెసర్ డాక్టర్ పి. రత్నాచారి, డాక్టర్ ఐ. సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దాక్షాయని తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు స్పందించరు, విన్నవించినా పరిష్కరించరు

**- బుట్ట దాఖలు అవుతున్న వినతులు**

**- భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, బాబు రాజు, అప్నా బజార్ నరేష్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, మధుసూదన్ రావు, జగదీష్ తదితరులు మూసాపేట జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులను కలిసి భరత్ నగర్ కాలనీ సమస్యల పట్ల వినతి పత్రం అందించారు. గత రెండు నెలలుగా ఎన్నోదపాలుగా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తున్నారని నాగిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ఈసారి కూడా వినతిపత్రం ఆందజేస్తున్నామని, ఈ సమస్యల పట్ల చర్యలు తీసుకోకపోతే కాలనీవాసులమైన మేము సంబంధిత శాఖ మంత్రిని కలిసి కాలనీలో నెలకొన్న పరిస్థితిపై నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అందుకు స్పందించిన మున్సిపల్ అధికారులు ఉద్యోగుల కొరత ఉన్నందువల్లే సమస్యల పరిష్కారం ఆలస్యం అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గత కొద్దిరోజులుగా సమస్యపై వినతి పత్రాలు అందజేస్తున్న స్పందించడం లేదని, సర్కిల్ పరిదిలో సిబ్బంది కొరత ఉంటే కాలనీ వాసులం మేమే స్వయంగా శ్రమదానం చేస్తామని, కాలనీలో ప్రజల సమస్యలు తీరుస్తామని, నమ్మకంతో భరత్ నగర్ ప్రజలు ఓటు వేసి మా సంక్షేమ సంఘాన్ని ఎన్నుకున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం మేము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకునే ఉద్యోగులు ఇలా నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని నాగిరెడ్డి హెచ్చరించారు.

# రాష్ట్ర సాధన కొరకు ప్రాణ త్యాగం చేసిన ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య : కాసాని వీరేష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య రాష్ట్ర సాధన కొరకు ప్రాణ త్యాగం చేశారని, వారు చేసిన సేవలు మరవలేమని జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా గన్పార్క్, తెలంగాణ ముదిరాజ్ భవన్, ఉస్మానియా యూనివర్సిటీ వద్ద కిష్టయ్య ముదిరాజ్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితులు లేని నిర్మాణాలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి, వారాసిగూడలో ఎక్కడ చూసినా ప్రభుత్వ పరిమితులను పక్కన పెట్టి ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. వారాసిగూడా మెయిన్ రోడ్డు పక్కనే పాత భవనం పైన ఎటువంటి అనుమతులు లేకుండా స్థానిక చోటామోటా నాయకులను అడ్డం పెట్టుకొని, నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాల ఫిర్యాదులపై అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తున్నారని స్తానికులు తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కారమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను పరిష్కారమే ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాక ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS COMPLEX SECUNDERABAD.**

O.S. NO: 507 /2025

Between:-

1, Mr. Sharad Murali, S/o. Late: Krishnamurthy Murali (©K.Murali), H.No: 12-13-419, Street. No: 1, Tarnaka, Secunderabad-500017.

2. Mrs. Krithika Murali, W/o. Mr. Abhishek Neelakantan, H.No: 12-13-419, Street. No: 1, Tarnaka, Secunderabad -500017.PLAINTIFFS

AND

1. The Tehasildar, Mandal Revenue Office (MRO) West Maredpally, Tarakarama Nagar, Tukaramgate Main Road, Malkajgiri, HYDERABAD-500047.

2. All Concerned. ...DEFENDANTS.

To,

1. The Tehasildar, Mandal Revenue Office (MRO) West Maredpally, Tarakarama Nagar, Tukaramgate Main Road, Malkajgiri, HYDERABAD-500047,

2. All Concerned.

Whereas the above named Plaintiffs filed the above Suit O.S. No: 507/2025 seeking for declaration to declare them as the Legal heirs of Late: Krishnamurthy Murali (@ K.Murali as per Hindu Succession Act, and the said case O.S. No: 507/2025 is pending before the Hon'ble III Senior Civil Judge, Secunderabad and stands posted to 06-01-2026, for your appearance and Counter. Hence you are hereby required to appear before this Hon'ble III Senior Civl Judge, Secunderabad either in person or through an Advocate duly instructed by you, failing which the matter will be decided on merits by setting you as Ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)

**GOSALA.S.V.SESHU**
Counsel for the Plaintiffs,
12-13-248, Street-2, Lane-9, Tarnaka
SECUNDERABAD — 500017
Mobile: 720-720-7211, 98490-47565.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CUM VI A.M.M. MEDCHAL MALKAJGIRI DISTRICT ATL.B.NAGAR**

O.S. No. 1170 of 2025

BETWEEN :

Smt. Chandrakala @ B. Chandrakala, W/o. VompuYadaiah, (D/o. (Late) B. Laxmaiah @ BaddamLaxmaiah @ BaddemLaxmaiah) Aged about : 51 years, Occupation : Daily Labour, R/o. H. No. 2-15-198, (Old House No. 15-198) Prashanth Nagar, Opp. Survey of India, Uppal, Hyderabad - 500 039.

....PLAINTIFF

AND

(1) The Tahsildar, UppalMandal, Uppal, Hyderabad - 500 039.

2) To All Concerned

...DEFENDANT Nos. 1 & 2

The above named plaintiff had filed the above suit requesting thisHon'ble Court to declare herself as the only legal heir of the Deceased (Late) Sri. B. Laxmaiah @ BaddamLaxmaiah @ Baddem Laxmaiah S/o. (Late) B. Muthaiah @ M. Muthaiah who died on 04-12-1999at H. No. 15-198, Uppal, Hyderabad. In order to get the legal heir certificate for mutation of the property acquired by the Deceased during his life time (viz., acquired the land to the extent of 68 sq. Yards through Form - D Patta in Survey No. 737/5 of Uppal Village and constructed the house in the said land, and got the H.No. as 2-15-198, (Old House No. 15-198) and paying the property tax regularly) in her name the above Plaintiff had filed the present suit before this Hon'ble court. The above suit is posted to 29-12-2025 for appearance. Please take notice that if anybody is having any objections in the above matter, they may appear before the Hon'ble II Additional Junior Civil Judge, Cum VI A.M.M. Medchal MALKAJGIRI DISTRICT ATL.B.NAGAR on 29-12-2025at 10.30 a.m. either in person or through an advocate with necessary documents. Otherwise the same will be decided in exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)

**K.V.S. SREEDHAR**
COUNSELS FOR PLAINTIFF
2-16-95, Prashanth Nagar,
Uppal, Hyderbad-500 039.
Cell No. 9949591593

# మాకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించండి

**● శ్యామ్ ప్రసాద్ నగర్ బస్తీవాసులు డిప్యూటీ మేయర్ కు వినతి ● ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా : మోతే శ్రీలత శోభన్ రెడ్డి**





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):బాగ్‌లింగంపల్లిలోని శ్యామ్ ప్రసాద్ నగర్ బస్తీవాసులు తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరుతూ సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. శ్యామ్ ప్రసాద్ నగర్‌లో గత 30 ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని వందలాది పేద కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. దశాబ్దాలు గడుస్తున్నా, ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేరలేదని, పక్కా ఇళ్లు లేక తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్యామ్ ప్రసాద్ నగర్‌లోనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ఒకవేళ అక్కడ సాధ్యం కాని పక్షంలో ప్రభుత్వం తరఫున ఇతర ప్రాంతాల్లోనైనా ఇళ్లు కేటాయించి ఆదుకోవాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ మేయర్ బస్తీవాసుల విజ్ఞప్తిపై డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను వెంటనే హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని బస్తీవాసులకు ఆమె హామీ ఇచ్చారు.

# కోట్లాది రూపాయల నిధులతో కాలనీలలో మౌలిక సదుపాయాలు

**కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో 8 లక్షల తో అర్బన్ బయోడైవర్సరీ ద్వారా మంజూరు చేయబడిన నిధులతో పార్కు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలోని పార్కుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డివిజన్ లో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్థానిక సంక్షేమ సంఘం నాయకులు %ఖురతీఎ% రెడ్డి,రాజిరెడ్డి, వెంకటేష్ గుప్తా,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి,గోపాల్ రెడ్డి,మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతికతతోనే ఇంజనీరింగ్ సవాళ్లకు పరిష్కారం

**● ఈఎస్‌సీఐ డైరెక్టర్ డా. జి. రామేశ్వరరావు ● ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో మూడు కీలక శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే ఇంజనీరింగ్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించగలమని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరరావు స్పష్టం చేశారు. అధ్యయనం అనేది నిరంతర ప్రక్రియ అని, ఇది వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఈఎస్‌సీఐలోని కన్వెన్షన్ సెంటర్‌లో సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ టెక్నాలజీ, క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ డివిజన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను డాక్టర్ రామేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా ఈఎస్‌సీఐ 12 డివిజన్ల ద్వారా ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, టెక్నో మేనేజర్లకు శిక్షణ ఇస్తూ, వారిలో ఉత్పాదకతను పెంచడం ద్వారా దేశ సుస్థిర అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. భారత ప్రభుత్వ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సహకారంతో 'డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఇన్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్' అనే అంశంపై ఐదు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతుల వివరాలను సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఆర్. వెంకట రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అస్సాం, ఒరిస్సా, మహారాష్ట్ర, త్రిపుర, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళ, ఢిల్లీ వంటి 10 రాష్ట్రాల నుండి సీనియర్ రవాణా మరియు పోలీస్ శాఖ అధికారులు హాజరయ్యారు. స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఇంటర్ కనెక్టెడ్ వెహికల్స్, ఐఓటీ ఇంటిగ్రేషన్ వంటి అంశాలపై నిపుణులైన సీనియర్ ఫ్యాకల్టీలు, మహీంద్రా యూనివర్సిటీ నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు.

**ఆయిల్ అండ్ గ్యాస్ రంగంలో నైపుణ్యాభివృద్ధి ..**



మేనేజ్‌మెంట్ టెక్నాలజీ హెడ్ డాక్టర్ యు.ఎస్. జ్యోతి పర్యవేక్షణలో 'పంప్స్ ఆపరేషన్ ఫర్ ఆయిల్ అండ్ గ్యాస్ అప్లికేషన్స్'పై మరో శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. దీనికి తమిళనాడులోని షెల్ ఇండియా లిమిటెడ్ (%హ్రావశ్రీశ్రీ ×అఎఖు%) నుండి 56 మంది మెకానికల్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు హాజరయ్యారు. వీరికి పంప్ స్టాండర్డ్స్, మెకానికల్ సీల్స్, అడ్వాన్స్ పంప్ టెక్నాలజీస్ వంటి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా షెల్ ఇండియా టీమ్ లీడ్ లక్ష్మీ నారాయణను ఈఎస్‌సీఐ డైరెక్టర్ శాలువాతో సత్కరించారు.

క్వాలిటీ అండ్ ప్రొడక్టివిటీ హెడ్ ఈ. రామ కిషోర్ ఆధ్వర్యంలో 'లీన్ సిక్స్ సిగ్మా గ్రీన్ బెల్ట్' శిక్షణా కార్యక్రమం జరిగింది. దీనికి ఓఎన్‌జీసీ వివిధ నౌకా నిర్మాణ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. వీరికి గ్రాఫికల్ అనాలసిస్, డెమైక్ మెథడాలజీ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమంలో ఈఎస్‌సీఐ చీఫ్ (ప్రాజెక్ట్స్) లక్ష్మీ కాంతరావు, డాక్టర్ పి. రాజారావు, ఇతర విభాగాల అధిపతులు పాల్గొన్నారు. డాక్టర్ భరత్ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# వివేక్ నగర్ పార్క్‌లో గీతా జయంతి.!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :చిక్కడపల్లి వివేక్ నగర్ జనతా పార్కులో ఘనంగా గీతా జయంతి వేడుకలు జరిగాయి మార్గశిర శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని ఈరోజు చిక్కడపల్లి వివేక్ నగర్‌లోని జనతా పార్కులో గీతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.గోపాల్ మరియు మాజీ కార్పొరేటర్ టి.శైలజ గోపాల్ ఆధ్వర్యంలో 'రేస్ వెల్ఫేర్ అసోసియేషన్' ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక నివాసితులు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు టి.గోపాల్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి భగవద్గీతోపదేశం చేసింది ఈ ఏకాదశి రోజునే కాబట్టి దీనిని గీతా జయంతిగా ఆచరిస్తారని తెలిపారు. గీతా జయంతి నాడు భగవద్గీతను పూజించి, గీతా పారాయణం చేయడం ద్వారా సత్ఫలితాలు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్తీక బహుళ అమావాస్య రోజున కూడా గీతా జయంతిని జరపాలని పాఠాంతరం ఉందని ఆయన సభకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు వాణీశ్వర శాస్త్రి, సత్యం దోనేటి, నాగేశ్వర్రావు, రామకృష్ణ, ఉల్లాస్. కనకతార, పద్మజ, పద్మ, లాస్య, శివ ఇంకా ఇతర కాలనీ వాసులు పాలుగొన్నారు

# వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ! ! :




ముషీరాబాద్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే పురస్కరించుకుని స్థానిక సుందరయ్య పార్క్ నుండి ఆర్టీసీ కళాభవన్ వరకు హెచ్ఐవి ఎయిడ్స్ పై ర్యాలీని టీజీశాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు అనంతరం ఆర్టీసీ కళాభవన్ లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు హెచ్ ఐ వీ నియంత్రణ అందరు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ ఉస్మానియా యూనివర్సిటీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడతు విద్యార్థులు హెచ్ఐవి అవగాహన ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జాయింట్ డైరెక్టర్ జాయిన్ డైరెక్టర్లు డాక్టర్ టి అనురాధ, అనురాగ్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# పాటల సందడి



అవని ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.విజయ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీ సంగీత విభావరి జరిగింది. అనురాధ మంగళంపల్లి స్వర్ణ పి.సుభాష్ తదితరులు పాటలను మధురంగా ఆలపించారు. ట్రాక్స్ పై కాకుండా ఆర్కెస్ట్రా తో ఈ పాటల సందడి సమ్మోహన పరిచింది.!: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నడిరోడ్డుపైనే 'రెయిన్‌బో' హాస్పిటల్ వంతెన !

**▶▶ నిబంధనలకు పాతర.. పబ్లిక్ స్థలం ఆక్రమణ ▶▶ రెండు బ్లాక్‌ల మధ్య యథేచ్ఛగా అక్రమ నిర్మాణం**

**▶▶ టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్లుగప్పిన వైనం ▶▶ తక్షణమే కూల్చివేయాలి బిఆర్ఎస్ సీనియర్ నేత, న్యాయవాది శ్రీకాంత్**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సామాన్య ప్రజలు చిన్న రేకుల షెడ్డు వేస్తేనే వాలిపోయే మున్సిపల్ అధికారులు, కార్పొరేట్ ఆసుపత్రులు నడిరోడ్డుపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి, పబ్లిక్ రోడ్డుపై ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమిస్తూ హైదర్‌నగర్‌లోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ యాజమాన్యం చేపడుతున్న ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై స్థానికులు మండిపడుతున్నారు. సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అధికారులు నిర్మాణ దారులతో కుమ్మక్కై అందిన కాడికి దండుకుని అక్రమ నిర్మాణానికి తెరలేపుతున్నాని స్థానికులు ఆరోపిస్తున్నారు. డివిజన్లలో అసలేం జరుగుతోందంటే హైదర్‌నగర్ పరిధిలో ఉన్న రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ తమ రెండు బ్లాక్ ల రాకపోకల కోసం పబ్లిక్ రోడ్డుపై ఆక్రమించి ఇదే అదనుగా పైనుంచి ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పబ్లిక్ రోడ్డు, లేదా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అనుమతులకు విరుద్ధంగా గాలిలో నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరమని, దీనిపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప, పనులను అడ్డుకోవడం లేదనే ఆరోపణలువినిపిస్తున్నాయి.

**చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదు:**

ఈ అక్రమ నిర్మాణంపై హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది శ్రీకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ "కార్పొరేట్ ఆసుపత్రులకు ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయమా? అని అధికారులను ప్రశ్నించారు. ప్రజలు రాకపోకలు సాగించే రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా భారీ నిర్మాణాలు చేపడితే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. తక్షణమే జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని, లేనిపక్షంలో న్యాయపరమైన పోరాటంతో పాటు, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.




# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**ములుగు జిల్లా బిజెపి పార్టీ ఇన్చార్జిగా డా. కొరదల నరేష్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కొరదాల నరేష్ ములుగు జిల్లా ఇంచార్జ్ గా తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు నియమించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నాయకులు నరేష్ నివాసం వద్ద వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను పూర్తి బాధ్యత నిర్వహిస్తూ ములుగు జిల్లాలో పార్టీని బలపరుస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేయడానికి ముందుంటానని తెలిపారు. కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి తను ఎప్పుడు ముందుంటానని అన్నారు. పార్టీ నిర్ణయించిన ఏ పనైనా చేయడానికి తాను సిద్ధంగా ఉంటానని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ములుగు జిల్లాలో బిజెపి పార్టీ తరఫున అత్యధిక సంఖ్యలో సర్పంచులను ,వార్డ్ మెంబర్లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.. విచ్చేసి నాకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, లంగటి నరేందర్ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వంశి రెడ్డి అరుణ్ నర్సింగ్ రావు, గోపాల్ రావు, రేపన్ రాజు, అక్కినపల్లి సాయి, వేణు వీరాచారి, కృష్ణంరాజు, మమత, నీరజ, దేవా, వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్40 వసంతాల ఉత్సవం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :1985 లో శాకాహారుల కోసం ప్రముఖులు సంఘ సేవకులు డాక్టర్ కొండపి నాగేశ్వరరావు ఎంతో శ్రమించి స్థాపించిన శ్రీ వీర బ్రహ్మేంద్ర దేశీయ విశ్వ బ్రాహ్మణ అసోసియేషన్ 40 వసంతాల పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు ముఖ్య అతిథిలు, ఈ సంఘం సభ్యులు అందరూ.ఈ సందర్భంగా ఆయన కుమారుడు గణేష్ బాబు సంకలనం చేసినవిశ్వకర్మ వేద విజ్ఞానమ్ ఆవిష్కరణ సభకు అధ్యక్షుడు గా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్టర్ ఆచార్య త్రిమూర్తుల గౌరీ శంకర్ వ్యవహరించారు. ముఖ్య అతిథిలు ఆచార్య చంద్రపాటి, భాషా ప్రవీణా తుమ్మోజు, భాషా ప్రవీణా నూతలపాటి, సనాతన సాహితి పులుకూరి , కవి సింహ పోకిరి కాశీపత్యవధాని సాహిత్య పీఠం గార్లపాటి, ఏలూరి , వంగిపురపు , చీరాల దేశీయ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యేల్చూరి , ఆముదాలపల్లి యేం డి చెన్నై అందరూ ముక్త కంఠంతో సృష్టి ఆరంభంలో స్వయంభువుగా విశ్వకర్మ పరమాత్మ మాత్రమే అవతరించి తానే 33 దేవతలను , ఈ జగత్తును సృష్టించారు ఋగ్వేదం, అధర్వ వేదం ఒక్కో శ్లోకం లో స్పష్టంగా కనిపిస్తుంది.ఆయనే విశ్వబ్రహ్మ , ఆయనే హిరణ్యగర్భుడు అని వేదాలు ఘోషిస్తున్నాయి అని అన్నారు. ఈ గ్రంథం లో మానవులకు నిత్య జీవితంలో వేదం, శాకాహారం , యోగాకు, సంబంధించిన అనేక అంశాలు కలిగి ఉన్నాయి,గణేష్ బాబు ఇటువంటి గ్రంథం సంకలనం చేయడం వారి తండ్రి తలపెట్టిన కార్యం పూర్తి చేయడం చాలా గొప్ప విషయం. ప్రతి ఒక్కరూ చదువు వలసిన గ్రంథం.గణేష్ బాబు 40 గ్రంథాలకు ద్రవ్య దాత ఇప్పటివరకు. చాలా రంగాలలో సేవా కార్యక్రములు చేస్తున్నారు.గణేష్ బాబు సంస్థ 40 వసంతాల ఉత్సవం రూబీ యానివర్సరీ ఈ సందర్భంగా 40 మందికి ప్రముఖులను ఘనముగా సన్మానించారు.గణేష్ బాబు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి.. నివాళులు అర్పించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ అమరవీరుడు పోలీస్‌కిష్టయ్య వర్ధంతి సందర్భంగా సీతాఫలమండి డివిజన్ వారాసిగూడలో సికింద్రాబాద్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కార్పొరేటర్ సామల హేమ నివాళులు అర్పించారు. శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి కార్పొరేటర్ సామల హేమ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ హితం కోసం, ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను కూడా పణంగా పెట్టిన ఆయన జీవితం ప్రతి తెలంగాణ బిడ్డకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ సాధన కోసం అమరులైన వీరుల త్యాగాలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని ఆమె అన్నారు.

# దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాలలో ముగిసిన ప్రీమియర్ లీగ్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా ముగిసింది. గత ఐదు రోజులుగా ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు, అలాగే ప్రీ ప్రైమరీ విద్యార్థులకు నిర్వహించిన ఈ క్రీడా–సాంస్కృతికోత్సవాలు సోమవారం ముగింపు కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థుల బృందం నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఎన్పీఎల్ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులతో పాటు హాజరైన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల అభినయం, క్రమశిక్షణ, ఉత్సాహం కార్యక్రమాలకు ప్రత్యేక శోభనిచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ, ఇలాంటి ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. నారాయణ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా క్రీడా రంగాల్లో కూడా ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు శారీరక, మానసిక వికాసం సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్.ఐ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఆర్ అండ్ డీ హెడ్‌లు, స్పోర్ట్స్ ఏఆర్పీ, సమన్వయకర్తలు, పీఈటీ గోపి తదితరులు పాల్గొన్నారు . విజయవంతంగా ఎన్పీఎల్ నిర్వహణకు కృషిచేసిన ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని యాజమాన్యం అభినందించింది.

# నిజామాబాద్ జిల్లా ఇంఛార్జిగా మాధవరం కాంతారావు

**శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు యన్. రామచంద్రరావు సారథ్యంలో నిజామాబాద్ జిల్లాకు కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మాధవరం కాంతారావు నూతన బిజెపి ఇంచార్జ్‌గా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వివి నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్.వంశీ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో భాజపా శ్రేణులు, కాంతారావు అభిమానులు శాలువాలు, గజమాలలు, పూలబోకేలతో సత్కరించి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విలువలతో కూడిన పార్టీ అని కొనియాడారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు, నాపై నమ్మకంతో నిజామాబాద్ జిల్లా ఇంఛార్జిగా బాధ్యతను కేటాయించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, శైలేష్, శంకర్ రెడ్డి, భగవంతు రెడ్డి ,పవన్, వేణు గోపాల్, రేపన్ రాజు, ప్రేమ్ కుమార్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా 43 కోట్ల మంది బాధితులు

**● కాక్లియర్ ఇంప్లాంట్ల అమరికే సరైన పరిష్కారం ● కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బి.భాస్కరరావు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ జనాభా లో 6% మంది..అంటే దాదాపు 43 కోట్ల మంది పాక్షికం గా, లేదా పూర్తిగా వినికిడి సమస్యతో బాధపడుతున్నారన్నది ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా. 2050 నాటికి ఈ సంఖ్య దాదాపు 70కోట్లకు చేరుకుంటుందని అంటున్నారు!శిశువు జన్మించినప్పుడే ఏమీ వినపడకపోతుంటే దాన్ని జన్మతః వచ్చిన వినికిడిలోపం అంటారు. అది వాళ్లకు మాటలు రావడం, భాషాపరమైన అభివృద్ధిపైనా ప్రభావం చూపుతుంది. దీన్ని వీలైనంత త్వరగా గుర్తించి, తగిన చికిత్స చేయించాలి. పుట్టే ప్రతి వెయ్యి మందిలో ముగ్గురు నలుగురికి తీవ్రమైన వినికిడి లోపం ఉంటుంటే, ఆరేడుగురికి మాత్రం కొద్దిపాటి సమస్య ఉంటోంది. సాధారణంగా వినికిడి 90% లేదా అంతకంటే ఎక్కువ దెబ్బతింటే "కాక్లియర్ ఇంప్లాంట్" పెట్టించడమే ఉత్తమ చికిత్స. ఇది ఒక ఎలక్ట్రానిక్ పరికరం. దీనివల్ల చెవుడు ఉన్నవారు, లేదా తీవ్రమైన వినికిడి లోపం ఉన్నవారికి శబ్దాలు వినపడతాయి. భారతదేశంలో ప్రతియేటా దాదాపు లక్ష మందికి పైగా పిల్లలు తీవ్రమైన వినికిడి లోపంతో పుడుతున్నారు. దాదాపుగా వీరందరికీ వారి మాట, భాషానైపుణ్యాలు మెరుగుపడాలంటే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు చేయించాలి. కానీ, మన దేశంలో మాత్రం ఇప్పటివరకు సుమారు 35వేల నుంచి 40 వేల వరకు మాత్రమే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు జరిగాయి. ఏడాదికి దాదాపు 5వేల మంది మాత్రమే ఈ శస్త్రచికిత్స చేయించుకుంటున్నారు. అంటే మొత్తం బాధితుల్లో 5%కు మాత్రమే సరైన చికిత్స అందుతోంది. మిగిలినవారికి తగిన అవగాహన లేకపోవడం, లేదా డబ్బుల సమస్య వల్ల చేయించుకోవట్లేదు. కిమ్స్ ఆస్పత్రి ఒక మాదిరి నుంచి తీవ్రమైన వినికిడి సమస్య ఉన్నవారికి ప్రభుత్వ, ప్రైవేటు పథకాల కింద కాక్లియర్ ఇంప్లాంట్లు అందిస్తోంది. కిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు చాలా మందికి కాక్లియర్ ఇంప్లాంట్లు పెట్టించుకున్నారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించిన 2025 కాక్లియర్ ఇంప్లాంట్ కిడ్స్ మీట్ 2025లో వాళ్లంతా కుటుంబ సభ్యులతో సహా పాల్గొన్నారు. ఇవి పెట్టించుకున్న తర్వాత తమకు వచ్చిన అసాధారణమైన వినికిడి, మాట సామర్థ్యాలతో ఎంతో సంతోషంగా ఉన్నారు. వీళ్లలో సుమారు 80 మంది వరకు పాటలు, నృత్యాలు, స్కిట్లు, కథలు చెప్పడం.. ఇలాంటి పలు కార్యక్రమాలు ప్రదర్శించారు. త్వరగా సమస్య గుర్తించి, వెంటనే చికిత్స చేయిస్తే ఎంతటి సామర్థ్యాలు అలవడతాయో వీటిద్వారా తెలిసింది. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ, "కాక్లియర్ ఇంప్లాంట్ టెక్నాలజీలో అత్యాధునిక మార్పులు వచ్చాయి. వినికిడి సంబంధిత సమస్యలన్నింటికీ కాక్లియర్ ఇంప్లాంట్ల అమరికే సరైన పరిష్కారం. ఒక చెవితో కంటే.. రెండు చెవులతో వినడం వల్ల అధిక ప్రయోజనం ఉంటుంది. ఇప్పుడు రోగులకు రిమోట్ మ్యాపింగ్, ఏఐ ఆధారిత వినికిడి మద్దతు లభిస్తున్నాయి. ఆడిటరీ వెర్బల్ థెరపీ (ఏవీటీ)గా పిలిచే ఈ చికిత్సలో రోగుల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. వారు పూర్తిగా సహకరిస్తేనే వినికిడి, మాట పూర్తిస్థాయిలో తిరిగొస్తాయి. దీనివల్ల దీర్ఘకాలంలో మంచి ఫలితాలు ఉండడంతో పాటు.. పిల్లలు పాఠశాలలకు వెళ్లి సాధారణంగానే అందరిలా చదువుకోవడం, ఆడుకోవడం లాంటివి చేసుకోవచ్చు" అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాక్లియర్ ఇంప్లాంటేషన్ రంగంలో నిపుణులైన డాక్టర్ జగిని జనార్దనరావు, డాక్టర్ రేవూరి మహేష్ కుమార్, డాక్టర్ బి.ఎ. ఆశ, డాక్టర్ బొడ్డుపల్లి శివప్రసాద్, డాక్టర్ రాయపాటి దీక్ష, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన వెంకటయ్య దంపతులకు ఘన సన్మానం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ప్రఖ్యాత కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానములో సుదీర్ఘ కాలం పాటు జూనియర్ అసిస్టెంటు గా విధులు నిర్వర్తించి ఇటీవల కార్యనిర్వహణాధికారిగా పదోన్నతి పొందిన మన్నె వెంకటయ్య నవంబరు 30 తేదీన ఉద్యోగ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణములో వెంకటయ్య, అన్నపూర్ణ దంపతులకు అత్మీయ సన్మానము చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా యం. వెంకటయ్య దంపతులకు శ్రీ స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులు, అర్చకుల ఆశీర్వచహనము అందించి స్వామి వారి ప్రసాదములు, శాలువాలతొ సత్కరించి వారి సుదీర్ఘ సర్వీసులో వెంకటయ్య తో తమకున్న అనుబంధాన్ని అర్చక, సిబ్బంది, కార్యనిర్వహణాధికారులు, ఆలయ చైర్మన్, ధర్మకర్తలు గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.ఇట్టి కార్యకమములో ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీన్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగం శెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ్ దుర్గా రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, కే. కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, యం. రాజేశ్వరి, ఎక్స్ అఫీషియో మెంబర్ అర్చక ఎస్. అంబా ప్రసాద్ మరియు వేద పండితులు, ముఖ్య అర్చకులు, అర్చకులు, వంట స్వాములు, భజంత్రీ విద్వాంసులు, కార్యాలయ సిబ్బంది, దేవాదాయ శాఖ కార్యనివహణాధికారులు శ్రీ డి. ప్రవీణ్ కుమార్, పి. శ్రీనివసులు, ఇతర దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య ఆత్మార్పణం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది : మహ్మద్ ఉస్మాన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రత్యేక తెలం గాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో తన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని ప్రాణత్యా గం చేసిన తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య అని తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ ఉస్మాన్ అన్నారు. సోమవారం పోలీసు కిష్ట య్య వర్ధంతి సందర్భంగా మౌలాలి చౌరస్తా లో ఆయన చిత్రపటానికి, ఉస్మాన్ పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిష్టయ్య ముదిరాజ్ ఒక పోలీస్ కాని స్టేబుల్ గా విధులు నిర్వహించారన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో, తన డిపార్ట్ మెంట్ లో కూడా తెలంగాణ ఉద్యోగులకు జరుగుతున్న అవమానాలను, తమపై సమై క్యవాదుల చేస్తున్న కుట్రలను, అణచివేతల ను ఆయన భరించలేక, కలత చెందాడన్నాడు. నా ఊపిరి పోయినా సరే, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోస్తానని కిష్టయ్య తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆ రోజు ఆయన చేసిన ప్రాణత్యాగం తెలంగాణవాదుల గుండెల్లో మంటను రేకెత్తించిందని అన్నారు. కిష్టయ్య బలి దానంతో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిందన్నారు. పోలీస్ కిష్టయ్య ఆత్మార్పణం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య వర్ధంతి, జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఉస్మాన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్య క్షుడు రెడ్డి ఆదినారాయణ ముదిరాజ్, మారుతీ ప్రసాద్, జియా మస్తాన్, ఆసిఫ్, ఐజాజ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు

## రసాయన శాస్త్రంలో పనస మహేష్‌కు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పనస మహేష్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కార్బాక్సమైడ్, సల్ఫోనామైడ్ ఉత్పన్నాల సంశ్లేషణ, లక్షణం, యాంటీప్రొలి ఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల మూల్యాంకనం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ మహేష్ క్యాన్సర్ పరిశోధనలో అంతర్లీనంగా ఉన్న కీలక సవాళ్లను, ముఖ్యంగా క్యాన్సర్ రకాలలో దాని సంక్లిష్టత, వైవిధ్యాన్ని పరిష్కరించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. తేలికపాటి ప్రతిచర్య పరిస్థితులలో వాణిజ్యపరంగా లభించే రసాయనాలను ఉపయోగించి నూతన 1-ఫినైల్ సైక్లోప్రొపేన్ కార్బాక్సమైడ్ ఉత్పన్నాలు, పైరజోల్-4-సల్ఫోనామైడ్ ఉత్పన్నాలను ఉత్పత్తి చేయడానికి లీనియర్ సింథటిక్ వ్యూహాన్ని అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఈ సమ్మేళనాలను అధునాతన విశ్లేషణాత్మక పద్ధతుల ను ఉపయోగించి పూర్తిగా వర్గీకరించారన్నారు.సెల్ టైటర్-గ్లో లుమినిసెంట్ ఎబిలిబిలిటీ అస్సేను ఉపయోగించి యూ937 హ్యూమన్ మైలోయిడ్ లుకేమియా కణాలపై వాటి యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల కోసం సంశ్లేషణ ఉత్పన్నాలను మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. మైటోమైసిన్-సి సానుకూల నియంత్రణగా పనిచేస్తోందన్నారు. సమ్మేళనాలు విషపూరితం కాకుండా గణనీయమైన యాంటీప్రొలిఫెరేటివ్ కార్యకలాపాలను ఈ ఫలితాలు చూపించాయని, క్యాన్సర్ సంబంధిత అనువర్తనాలలో మరింత అన్వేషణకు వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించినట్టు పేర్కొన్నారు.డాక్టర్ మహేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గీతా జయంతి




:త్యాగరాయ గానసభలో గీతా జయంతి ని పురస్కరించుకుని భగవద్గీత శ్లోకాలను చింతలపాటి మూర్తి వినిపించారు.దేవిక మాధురి నేహా సహస్ర శ్రేయ దీక్షిత ఉషార్వి రీతికా సాయి శ్రీ య ప్రణతి ....కూచిపూడి నాట్యం సమ్మోహనంగా సాగింది. గురువు జే. రేణుకా ప్రభాకర్ .ఈ కార్యక్రమం లో డా. ఎం కే రాము / ఓలేటి పార్వతీశం దైవజ్ఞ శర్మ అతిథులుగా పాల్గొని గీత ప్రశస్తి వివరించారు

: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## స్వర మాధురి !



స్వర మాధురి సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.సంస్థ అధ్యక్షురాలు సాయి పావని తో పాటు ఆలపించినవారు- వెంకీ కుడిగంటి అర్చన రీట రాము బీ ఎస్ ఎన్ ఎల్ ప్రసాద్ శిరీష చిరంజీవి శ్రీరామ్మూర్తి వాసు ఏవీ రమణ వెంకట లక్ష్మి రాం ద్రోణం రాజు సిరి పాటలు పాడారు.మీసాల పిల్ల ..మెరిసేటి జాబిలి నువ్వే...యమహో నీ యమ యమ అందం...తదితర పాటలను ఆలపించారు. రచయిత్రి డా. తిన్నేటి సుధా దేవికి గాయనీ గాయకులు ఘన నివాళులు అర్పించారు.ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు.

**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సాహెబ్‌నగర్ నుంచి శ్రీ శైల క్షేత్రానికి తరలిన శివ స్వాములు

- శివ నామస్మరణతో మార్మోగిన శ్రీ రామలింగేశ్వర దేవాలయ పరిసరాలు శివ తత్వాన్ని విశ్వ వ్యాప్తం చేస్తాం
- శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశివమాల ధారణ చేసిన స్వాములు మండల కాలం పాటు దీక్షలు పూర్తి చేసుకొని సోమవారం ఉదయం ఇరుముడులు కట్టుకొని శివయ్య దర్శనార్థం శ్రీ శైలం పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షులు, సాహెబ్‌నగర్ శ్రీ ఉమారామలింగేశ్వర దేవాలయ చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అక్టోబర్ 22న వందలాది మంది శివ స్వాములకు మాలాధారన చేయించారు. మండల కాలం పాటు దీక్షలు చేసిన స్వాములకు సోమవారం వనస్థలిపురం సాహెబ్‌నగర్ లోని శ్రీ ఉమారామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడులు కట్టుకొని ఆర్టీసి ప్రత్యేక బస్సులో ఆ శివయ్య దర్శనార్థం శ్రీ శైల క్షేత్రానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు ఓం నమఃశివాయ నామస్మరణతో మర్మోగాయి. ఈ సందర్భంగా గురుస్వామి ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ శివ మాలాధారణ చేసి స్వాములకు నూతన వస్త్రాల పంపిణీ, మాలాధారణ కిట్టు అందజేయడం జరిగిందని తెలిపారు. మండల కాలం పాటు శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, భవానిస్వాములు, వందలాది మందికి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మండల కాలం పాటు దీక్షలు పూర్తి చేసుకున్న స్వాములకు ఇరుముడులు కట్టించి ఆర్టీసి ప్రత్యేక బస్సులో స్వాములను శ్రీ శైల క్షేత్రానికి తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. శివ నామాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి యేట శివ మాలాధారణ చేసి స్వాములకు ఉచితంగా నూతన వస్త్రాలు, మాలలు అందజేసి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీ శైల క్షేత్రానికి తరలివెళ్లిన వారిలో శివ స్వాములు, దేవాలయ కమిటి సభ్యులు ఉన్నారు.

# అవయవ దానం ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం రాఘవేంద్రనగర్ కాలనీ వెల్ఫేర్ భవన్‌లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరీర అవయవ దానం పై ఆర్. నర్సయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం ప్రతినిధి గూడూరి సీతా మహలక్ష్మి పాల్గొని అవయవ దానం ప్రాముఖ్యత గురించి వివరిస్తు బ్రెయిన్ డెడ్ అయినపుడు అవయవ దానంతో పునర్ జీవించాలని, రక్త దానంతో ప్రాణ దాతరలుగా వర్ధిల్లాలని, మరణించిన తర్వాత నేత్ర దానంతో అంధులకు చూపునివ్వాలని, శరీర దానంతో వైద్య విధ్యార్థుల పరిశోధనకు సహకరించాల ని, విద్యాదానంతో నిరుపేద పిల్లల భవిష్యత్ పునాది వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్. నర్సయ్య టాస్క వైస్ ప్రసిడెంట తన మరణం అనంతరం తన బాడీని మెడికల్ కాలేజీకి అప్పగిస్తానని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాన అవయవ దానం సంఘం గౌరవ అధ్యక్షులు యస్. రామచంద్రరావు, కమిటి పెద్దలు బుచ్చిరెడ్డి, జానార్ధన్‌రెడ్డి, నరహరి, కైలాష్‌నాద్, శేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణ, ధనలక్ష్మి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజాసింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల సేవా సమితి ప్రతినిధులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కృష్ణ గోపాల సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, వైస్ ప్రసిడెంట్ నరోత్తమకుమార్‌లు ఎమ్మెల్యే రాజాసింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కృష్ణ గోపాల సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే రాజాసింగ్ కు వివరించారు. సానుకూలంగా స్పందించిన రాజాసింగ్ సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అలాంటి సేవా కార్యక్రమాలలో కృష్ణ గోపాల సేవా సమితి అగ్రభాగంలో ఉండడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు ఎమ్మెల్యేకు మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు.



# బిఎన్‌రెడ్డినగర్ అభివృద్ధి – సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కాలనీల పర్యటనలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సిసి రోడ్ల పనులను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని సాయిరాంకాలనీలో 17.50 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం, ఆఫీసర్స్‌కాలనీలో 34 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, ఎన్జీఓస్‌కాలనీలో 21 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మానం, శ్రీపురర కాలనీలో 18.0 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పనులను కాలనీల వాసులతో కలిసి పర్యవేక్షించారు. అభివృద్ధి పనుల్లోనాణ్యతాప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సిబ్బందికి సూచించారఉ. డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని,కాలనీలలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నానని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సాయిరాంకాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ, శ్రీ పురం కాలనీ అధ్యక్షులు ముత్యంరావు, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, శ్రీధర్‌రావు, గంగం ప్రేమ్‌నాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మహేష్‌గౌడ్, సురేష్‌కుమార్, సుధీర్, హరిక్రిష్ణ, మధుసూదన్ రెడ్డి, గిరి, శివకుమార్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# జర్ణలిస్టుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలి

## ఎల్బీనగర్‌లో మహా ధర్నా కరపత్రం ఆవిష్కరణలో టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి కొంపెల్లి శ్రీ కాంత్‌రెడ్డి, మేకల సత్యనారాయణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్ణలిస్ట్ (టియుడబ్ల్యుజె ) ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి కొంపెల్లి శ్రీ కాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎల్బీనగర్‌లో మహాధర్నా కరపత్రాన్ని యూనియన్ నాయకులు నరసింహ, రచ్చ శేఖర్, శ్యామ్‌ప్రసాద్, దశరథ్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు సీనియర్ జర్ణలిస్ట్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్ణలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. జర్ణలిస్ట్‌ల జీవితాలు గత పుష్కర కాలంగా ఏ మాత్రం మెరుగు పడలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. 10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో పయనిస్తుందన్నారు. జర్ణలిస్టులకు అక్రిడియేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని తెలిపారు. వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్య తరగతి పత్రికలను ఆదుకోవాలి అనే అంశాల, ఆరోగ్య భీమా పథకాన్ని వెంటన పునరుద్ధరించాలని, అమరులైన జర్ణలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్య తరగతి పత్రికలను ఆదుకోవాలన్నారు. జర్ణలిస్టుల డిమాండ్లపై ఈనెల 3న జరుగనున్న ధర్నా కార్యక్రమంలో జర్ణలిస్టులంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్ణలిస్టులు కీసరి మల్లేష్‌గౌడ్, వెంపటి గణేష్, కర్నాటి శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, మహేష్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ర్యాలీ నిర్వహించిన డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి అధ్యక్షతన ప్రిన్సిపాల్ డా. గంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీతోపాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్యాధికారి డా. వెంకటి మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పరిస్థిలకు అనుగుణంగా హెచ్ఐవి/ఏయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని,ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కమ్యూనిటీ స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పిస్తేనే కొత్త కేసులను తగ్గించగలమని,ఫీల్ట్ సిబ్బంది,ఐసిటిసి సిబ్బంది,ఎన్.జి.వో.ల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అదనపు జిల్లా వైద్యాధికారి డా. సరస్వతి ప్రసంగిస్తూ జిలా వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాలు ప్రస్తుతం హెచ్.ఐ.వి./ఏయిడ్స్ పరిస్థితిపై వివరించారు. ప్రిన్సిపాల్ డా. గంగాధర్ ప్రసంగిస్తూ పి.జి. కాలేజీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందని,విద్యార్థుల్లో హెచ్ఐవి/ఏయిడ్స్‌పై అవగాహన పెంపొందంచడానికి ఇది ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా పి.జి.కాలేజీ విద్యార్థులు ప్రత్యేకంగా పాటలు పాడుతూ,ఉపన్యాసంద్వారా విద్యార్థులందరు ఏయిడ్స్,హెచ్ఐవి గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఏ డా. రామకృష్ణ చౌదరి పాల్గొని హెచ్ఐవి/ఏయిడ్స్,స్టిగామ అండ్ డిస్క్రిమినేషన్ గురైన వారికి డిఎల్ఎస్ఏద్వారా అందించే న్యాయ సేవల గురించి వివరించారు. చివరగా హెచ్ఐవి ఫ్రీ ఇండియా అనే ప్రతిజ్ఞ చేసి,ఐఈసి ఏగ్జిబిసన్ స్టాల్స్‌ను పరిశీలించిన తర్వాత కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ.డా. శ్రీధర్, పి.ఓ. డా. శ్రీకళ,డా. శ్రీకాంత్,డా. సాయిబాబా, డా. రాములు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్ ప్రభుత్వ స్థల పరిరక్షణకు 19.50 లక్షలతో ప్రహరి గోడ నిర్మాణం

## ఎమ్మెల్యే గాంధీ



ఆల్విన్ కాలనీ,మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిరక్షించేందుకు రూ.19.50 లక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా పనులను సోమవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పీజేఆర్ నగర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని రక్షించే కార్యక్రమంలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తయ్యాక, ఆ ప్రాంతంలో మొక్కలు నాటి చిన్న ఉద్యానవనంలా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడం మనందరి బాధ్యత అని, కాలనీ ప్రజల అవసరాల మేరకు ఆ స్థలాన్ని భవిష్యత్తులో మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించేలా చూడాలని సూచించారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ. శ్రావణి, చంద్రకాంత్, కాలనీ వాసులు యాదగిరి, రాజుగౌడ్, మల్లేష్, రాజు, శంకర్, వీరబాబు, కృష్ణ, రమేష్, శ్రీను, మల్లేష్, నరేష్, చిన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లాలాపేట స్విమ్మింగ్ పూల్ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉంటుంది

## స్విమ్మింగ్ పూల్, ఫంక్షన్ హాల్ భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి : ఎంఎల్ఏ పద్మరావు గౌడ్





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో వివిధ అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తున్నామని, లాలాపేట లో కొత్త మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, , మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం లాలాపేట ప్రాంతంలో పద్మారావు గౌడ్ పర్యటించారు. లాలాపేట లో జీ.హెచ్.ఎం.సీ. ద్వారా రూ.12 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను తనిఖీ చేశారు. అదే విధంగా రూ.13 కోట్ల ఖర్చుతో వైద్య శాఖ నిర్మిస్తున్న 50 పడకల కొత్త ఆసుపత్రి భవన నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడతూ పేద, మధ్య తరగతులకు చెందిన వారి వివాహాది శుభకార్యాలకు అనువుగా లాలాపేట లో మంచి హంగులతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అదే విధంగా అధునాతన హంగుల స్విమ్మింగ్ పూల్, కార్పోరేట్ తరహా వైద్య సేవలు ఉచితంగా అందించే ఆసుపత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో నిలపాలని ఆదేశించారు. అంతర్జాతీయ పోటీల నిర్వహణకు వీలుగా స్విమ్మింగ్ పూల్ లో వివిధ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు మాధవి, వేణు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అయ్యప్ప 18వ మహా పడిపూజ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలోని టిఎన్ఆర్ నార్త్ సిటీ మాల్ ప్రక్కన ఈనెల 6వ తేదీన తత్వమసి సేవా సమాజం, కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18 పడుల మహా పడిపూజ కార్యక్రమ పనులను సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, తత్వమసి సేవా సమాజం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన టిఎన్ఆర్ నార్త్ సిటీ మల్టీప్లెక్స్ ప్రక్కనగల స్థలంలో నిర్వహించనున్న 18 పడులతో మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానున్ననందున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమ నిర్వాహకులకు సూచించారు. అలాగే పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు రానున్నందున ట్రాఫిక్ సమస్య కలగకుండా సిబ్బందిని నియమించి ట్రాఫిక్ రద్దీ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, విజయ్ హరీష్, జయరాం, రమేష్, వెంకటేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివి జన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ను సోమవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు కాలనీలో భద్రతాపరమైన చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అర్జున్ రావు, సైదిరెడ్డి, రామ్ రెడ్డి, విద్యాసాగర్, రాధాకృష్ణమూర్తి, విశ్వేశ్వరరావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

## మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండికి చెందిన కీర్తన, బౌద్ధనగర్ కు చెందిన వెన్ను సరళ తీవ్ర అస్వస్థతకు గురై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయించడంతో వారిని ఆదుకొనేందుకు, వైద్య సేవలకు వీలుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్.ఓ.సీ. పత్రాలను సమకూర్చి అందించారు. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి రూ.2 లక్షల చొప్పున ఎల్ఓసి పత్రాలను స్థానిక నేతల సమక్షంలో అందించారు.

# సురభి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలో మురుగునీటి సమస్యలు, డ్రైనేజీ పైప్ లైన్ పనులు, పారిశుధ్యం, తాగునీటి నాణ్యత, విద్యుత్ సమస్యలను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. చాలాకాలంగా కొనసాగుతున్న మురుగునీటి సమస్యను రెండు వారాల్లో పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించినట్టు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. చెత్త సేకరణ, దోమల నివారణ, క్లోరినేషన్ వంటి సేవలను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మార్గదర్శకత్వంలో డివిజన్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకవెళ్తున్నామని, సంక్షేమ పథకాల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డాక్టర్ ఏఎంఓహెచ్ శ్రీకాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఏఎంసీ శ్రీనివాస్, టాక్స్ ఇన్స్పెక్టర్ దీపక్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షుడు బస్వరాజ్, సెక్రటరీ సి.వి భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు ఎస్ ఏ చంద్రశేఖర్, ఆర్ కోదండరామ్, ఆర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ పూజిత్ సాయి, వీ.స్వరూప్, విద్యుత్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# డిసెంబరు 5-14 వరకు హైదరాబాద్‌లో 30వ యూరోపియన్ యూనియన్ ఫిలిం ఫెస్టివల్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సినిమా, సంస్కృతులకు చిరునామాగా నిలిచిన భాగ్యనగరం మరో అంతర్జాతీయ సినీ ఉత్సవానికి సిద్ధమైంది. యూరోప్ భారతదేశాల మధ్య సాంస్కృతిక అనుబంధానికి ప్రతీకగా నిలిచిన యూరోపియన్ యూనియన్ ఫిలిం ఫెస్టివల్ (యు.యూ. ఫిలిం ఫెస్టివల్) తన 30వ ఎడిషన్‌తో డిసెంబరు 5 నుంచి 14వ తేదీ వరకు హైదరాబాద్‌లో ఘనంగా జరగనుంది. ఢిల్లీ, బెంగళూరుల్లో విజయవంతమైన ప్రదర్శనల అనంతరం ఈ ఫెస్టివల్ హైదరాబాద్ ప్రేక్షకుల ముందుకు రానుంది. మూడు దశాబ్దాల సినీ ప్రయాణాన్ని జరుపుకుంటున్న ఈ ఫెస్టివల్ ప్రారంభ ప్రదర్శనగా నెదర్లాండ్స్‌కు చెందిన డచ్ దర్శకుడు జెల్లె డి జోంగ్ రూపొందించిన 'మెమరీ లేన్' చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. మరణం, వివాహం, ప్రేమ, మనస్పర్థల పరిష్కారం, విడిచిపెట్టే కళ వంటి భావోద్వేగాలను అత్యంత సున్నితంగా ఆవిష్కరించిన ఈ సినిమా ప్రారంభ చిత్రంగా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రసాద్ ల్యాబ్ ప్రివ్యూ థియేటర్, శ్రీ సారథి స్టూడియోలు, అలయన్స్ ఫ్రాన్సైస్ హైదరాబాద్ వంటి వేదికల్లో చిత్ర ప్రదర్శనలు జరగనున్నాయి. యూరోపియన్ జీవనశైలి, సమాజం, సంస్కృతిని పరిచయం చేస్తూ, ఇండో యూరోపియన్ సాంస్కృతిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ ఉత్సవ లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఏడాది ఫెస్టివల్‌లో యూరప్ వ్యాప్తంగా ప్రశంసలు పొందిన విభిన్న కథాంశాల చిత్రాలు ప్రదర్శించనున్నారు. బెల్జియం చిత్రం 'జూలీ కిప్స్ క్వయిట్' ఒక క్రీడాకారిణి జీవితంలో చోటుచేసుకున్న సంక్షోభం, నిశ్శబ్ద పోరాటాన్ని హృదయానికి హత్తుకునేలా చూపిస్తుంది. ఆస్ట్రియా చిత్రం 'హ్యాపీ' పత్రాలు లేని వలసదారుడు తన కుమార్తె భవిష్యత్తు కోసం చేసే ప్రయత్నాలను ఆవిష్కరిస్తుంది. ఫ్రాన్స్ చిత్రం 'హోలీ కౌ' బాల్యం నుంచి యువత దశకు మారుతూ ఎదురయ్యే అనుభవాలను, ధైర్యాన్ని ప్రతిబింబిస్తే, జర్మనీ చిత్రం 'డైయింగ్' కుటుంబ బంధాలు, మరణం, విరహాలను భావోద్వేగం, హాస్యంతో మేళవిస్తుంది. డెన్మార్క్ చిత్రం 'మాటర్స్ ఆఫ్ ది హార్ట్' మద్యపానం కారణంగా విచ్ఛిన్నమయ్యే కుటుంబంలోని సున్నితమైన సంబంధాలను పరిశీలిస్తుంది. రొమేనియా చిత్రం 'త్రీ కిలోమీటర్స్ టు ది ఎండ్ ఆఫ్ ది వరల్డ్' చిన్న గ్రామ నేపథ్యంతో వ్యక్తిత్వం, పక్షపాతం, అంగీకారం వంటి అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఇటలీ చిత్రం 'ఫమీలియా' ఆధునిక కుటుంబ జీవితం లోని సంక్లిష్ట భావనలను స్పృశిస్తుంది. ఈ సందర్భంగా భారతదేశంలోని యూరోపియన్ యూనియన్ రాయబారి హెర్వే డెల్ఫిన్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రేక్షకుల నుంచి గత ఏడాది లభించిన అద్భుత స్పందన మళ్లీ ఈ నగరానికి రావడానికి ప్రేరణనిచ్చిందన్నారు. సినిమాను జీవితానికి అద్దంలా చూసే భావుక ప్రేక్షకులు హైదరాబాద్‌కు ప్రత్యేకత అని పేర్కొన్నారు. రాజమౌళి వంటి దర్శకులు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం, ఈ నగరం సృజనాత్మకతకు కేంద్రంగా ఎదగడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. యూరోపియన్ భారత సాంస్కృతిక సంభాషణను మరింత బలోపేతం చేయడమే ఈ ఫెస్టివల్ లక్ష్యమన్నారు. ఫెస్టివల్ క్యురేటర్ ఆర్థూర్ జబోర్స్కి మాట్లాడుతూ, ఢిల్లీ, బెంగళూరుల్లో లభించిన స్పందన తర్వాత హైదరాబాద్ ప్రేక్షకుల స్పందనపై ఎంతో ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. ఇక్కడి ప్రేక్షకులు సినిమాను భావోద్వేగంగా అనుభవిస్తారని, అందుకే ఎంపిక చేసిన చిత్రాలను ఈ నగరంలో ప్రదర్శించటం సంతృప్తినిస్తోందన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ అధ్యక్షుడు కె.వి. రావు మాట్లాడుతూ, 23 యూరోపియన్ దేశాల నుంచి వచ్చిన 23 విశిష్ట చిత్రాలను ప్రదర్శించడం గర్వకారణమన్నారు. ఇప్పటివరకు నగరంలో 11 యూరోపియన్ యూనియన్ ఫిలిం ఫెస్టివల్స్‌ను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ ఎడిషన్‌లో ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రొయేషియా, సైప్రస్, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, హంగేరీ, ఐర్లాండ్, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, పోలాండ్, రొమేనియా, స్లోవేకియా, స్లోవేనియా, స్వీడన్, స్పెయిన్, ఉక్రెయిన్ తదితర 23 దేశాల చిత్రాలు ప్రదర్శించబడనున్నాయి. ఈ అన్ని సినిమాలు ఇంగ్లీషు ఉపశీర్షికలతో ప్రదర్శించబడతాయని, ప్రవేశం ముందుగా వచ్చిన వారికి ముందుగా అనే విధానంలో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కొన్ని చిత్రాలకు 18 ఏళ్లకు పైబడినవారికే అనుమతి ఉండటంతో, ప్రేక్షకులు ముందుగా రేటింగ్‌ను పరిశీలించాలని సూచించారు.

# థామస్ కుక్ ఇండియా, ఎస్.ఓ.టి.సి ట్రావెల్ యూరప్ వేసవి 2026 పర్యటనల ప్రకటన

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ప్రయాణ సేవల సంస్థ థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, దాని అనుబంధ సంస్థ ఎస్.ఓ.టి.సి ట్రావెల్‌తో కలిసి యూరప్ వేసవి 2026 సెలవుల ప్యాకేజీలను ప్రకటించింది. యూరప్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు, ప్రత్యేక అనుభవాలతో కూడిన సమగ్ర పోర్ట్‌ఫోలియోను ఈ సందర్భంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. హామీ ఉన్న బయలుదేరే తేదీలతో కూడిన గ్రూప్ పర్యటనలు, ప్రీమియం, విలువతో కూడిన, జేబుకు అనుకూలమైన టూర్ ఎంపికలను ఇందులో పొందుపరిచారు. భారతీయ ప్రయాణికులను మరింతగా ఆకర్షించేందుకు యూరప్‌ను ఐదు ప్రత్యేక ప్రాంతాలుగా విభజించి ప్యాకేజీలను రూపొందించినట్లు సంస్థలు వెల్లడించాయి. పశ్చిమ యూరప్‌లో ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, నెదర్లాండ్స్, బెల్జియంలతో తూర్పు యూరప్, బాల్కన్స్ ప్రాంతంలో జర్మనీ, చెక్ రిపబ్లిక్, హంగేరీ, పోలాండ్, క్రొయేషియా, స్లోవేనియా, సెర్బియా, బోస్నియా-హెర్జెగోవినాలతో స్కాండినేవియా, బాల్టిక్ దేశాల్లో ఫిన్లాండ్, స్వీడన్, నార్వే, డెన్మార్క్‌తో స్పెయిన్, పోర్చుగల్, మొరాకోతో కూడిన ఐబీరియన్ ప్రాంతంతో అలాగే యుకె, రష్యా, ఇటలీ, గ్రీస్, స్విట్జర్లాండ్ లాంటి ఒక్కో గమ్యస్థాన పర్యటనలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ప్యాకేజీల్లో ప్రత్యేక ప్రారంభ ఆఫర్లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఎంపిక చేసిన పర్యటనల్లో ఉచిత సెలవులు, ఉచిత క్రూయిజ్ లేదా దంపతులకు గరిష్ఠంగా డెబ్బై వేల రూపాయల వరకూ తగ్గింపును సంస్థలు ప్రకటించాయి. దీర్ఘకాల యూరప్ టూర్ల బుకింగ్‌పై బాల్కన్ దేశాలు, మొరాకో, ఫ్రెంచ్ రివేరా, బాల్టిక్ ప్రాంతాలకు ఉచిత రాత్రి సౌకర్యాలు కల్పిస్తున్నారు. అలాగే యూరప్ పర్యటన బుక్ చేసుకునే వారికి ప్రత్యేకంగా క్రూయిజ్‌లు ఉచితంగా అందిస్తున్నారు. బ్యాంకు కార్డుల ద్వారా చెల్లింపులపై అదనపు తక్షణ తగ్గింపులు కూడా ప్రకటించారు. ప్రత్యేక అనుభూతులను కోరుకునే ప్రయాణికుల కోసం వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా పర్యటనలను రూపొందిస్తున్నట్లు థామస్ కుక్, ఎస్.ఓ.టి.సి సంస్థలు వెల్లడించాయి. స్థానిక సంస్కృతి, సంప్రదాయ వంటకాలు, సహజ సౌందర్యాన్ని దగ్గరగా అనుభవించేలా ఈ టూర్లు రూపొందించామని పేర్కొన్నారు. భారతీయ వినియోగదారులకు యూరప్‌ను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా థామస్ కుక్ ఇండియా ప్రెసిడెంట్, కంట్రీ హెడ్ రాజీవ్ కాలే మాట్లాడుతూ, యూరప్ భారతీయులకు ఎప్పటికీ ఆకర్షణీయమైన గమ్యస్థానమని అన్నారు. వేసవి 2026 పర్యటనల ద్వారా యూరప్‌ను మరింత సరసమైన ధరల్లో, విభిన్న అనుభవాలతో అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ముందస్తు బుకింగ్‌లతో ప్రయాణికులు ధరల ప్రయోజనాలతో పాటు వీసా ప్రక్రియను సులభంగా ప్రారంభించవచ్చని వివరించారు. ఎస్.ఓ.టి.సి ట్రావెల్ అధ్యక్షుడు, కంట్రీ హెడ్ ఎస్.డి. నందకుమార్ మాట్లాడుతూ, యూరప్ సమ్మర్ 2026 ప్యాకేజీలు సంస్థ ఆవిష్కరణ, విలువ, వినియోగదారుల సంతృప్తి లక్ష్యాలను ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. యూరప్ మార్కెట్ సంస్థ వృద్ధికి కీలకమని, కొత్త పర్యటనల ప్రారంభం తమ నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

# నేడు రవీంద్రభారతిలో భాగ్యనగర్ నృత్యోత్సవం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : శ్రీకీర్తి నృత్య అకాడమి ఆధ్వర్యంలో డిసెంబర్ 2వ తేదీ మంగళవారం భాగ్యనగర్ డ్యాన్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్, ప్రముఖ ఆంధ్రనాట్య గురు డాక్టర్ సజని వల్లభనేని, డ్యాన్స్ ఇండియా సంపాదకులు డాక్టర్ విక్రమ్ కుమార్ తెలిపారు. తొలిసారి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న భాగ్యనగర్ నృత్యోత్సవాల్లో పాల్గొనేందుకు దేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి 40 మందికి పైగా ప్రముఖ నాట్య కళాకారులు పాల్గొనేందుకు హైదరాబాద్ విచ్చేసారని వారు వివరించారు. సోమవారం రవీంద్రభారతిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. ఇటలీకి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఒడిస్సి, చౌ నృత్య కళాకారిణి ఇలియానా సిటారిస్టిని మహాంకాళి మోహన్ జాతీయ స్మారక పురస్కారంతో సత్కరించనున్నారు. తమిళనాడుకు చెందిన డాక్టర్ దివ్యసేన (భరతనాట్యం), కర్ణాటక కథక్ కళాకారిణి శ్వేత వెంకటేష్ లను మహాంకాళి మోహన్ జాతీయ యువ పురస్కారాలను అందజేయున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర కళాకారిణి కశ్మీరా త్రివేదిని జాతీయ ఉత్తమ నృత్య సంచాలకులుగా సన్మానించనున్నారు. భాగ్యనగర్ జాతీయ గౌరవ పురస్కారాల కోసం ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ వనజా ఉదయ్, డాక్టర్ వేలూరి సుమిత్ర, డాక్టర్ కె. రత్నశ్రీ, డాక్టర్ ఆర్. సుధాకర్, డాక్టర్ విజయ్ పాల్, డాక్టర్ హెచ్. అనితలను ఎంపిక చేశారు. ఈ వేడుకలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ రమేష్ పటేల్, డాక్టర్ కోట్ల హనుమంతరావు, కె. గీతామూర్తి, డాక్టర్ మహ్మద్ రఫీ, డాక్టర్ కళాకృష్ణ, డాక్టర్ భాగవతుల సేతురామ్, బొప్పన నరసింహారావు అతిథులుగా పాల్గొంటారని నిర్వాహకులు డాక్టర్ సజని వల్లభనేని వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులచే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కళాప్రియులు విచ్చేసి దిగ్విజయం చేయాలని కోరారు.

# హైదరాబాద్‌లో కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్: కృత్రిమ మేధస్సు రంగంలో తెలంగాణ మరో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఆత్రియా ఇంటర్నేషనల్ టెక్ పార్క్‌లో కోవాసెంట్ టెక్నాలజీస్ నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ ఇన్నోవేషన్ సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సోమవారం ప్రారంభించారు. ఏజెంటిక్ ఏఐ ఆధారిత పరిష్కారాల అభివృద్ధి, అమలకు ప్రత్యేకంగా అంకితమై ఈ కేంద్రం పని చేయనుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, ఐఏఎస్, మంత్రికి ఐటీ సలహాదారు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఏఐ ఎకోసిస్టమ్‌లో ఈ ఇన్నోవేషన్ సెంటర్ ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కోవాసెంట్ కొత్త ఏఐ ఇన్నోవేషన్ సెంటర్‌లో ప్రస్తుతం 500 మంది ఏఐ ఇంజనీర్ల సామర్థ్యంతో కార్యకలాపాలు ప్రారంభించనుండగా, 2028 నాటికి ఈ సంఖ్యను 3 వేల మందికి పెంచేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ బాధ్యతాయుతంగా, భద్రతతో కూడిన గార్డ్‌రైల్స్ ఆధారంగా, భారీ స్థాయిలో ఏజెంటిక్ ఏఐ పరిష్కారాలను స్వీకరించేందుకు ఈ సెంటర్ అనువుగా రూపకల్పన చేశారు.

ప్రారంభోత్సవంలో మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా నగరాలు కృత్రిమ మేధస్సు యుగానికి నాయకత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ మాత్రం లోతైన సామర్థ్యం, దీర్ఘకాల దృష్టితో భిన్నమైన మార్గంలో ముందుకెళ్తోందన్నారు. ఏఐ, సైబర్ భద్రత వంటి రంగాల్లో ప్రత్యేకమైన పాత్రలు వేగంగా విస్తరిస్తున్నాయని, కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ఈ ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. హైదరాబాద్ ఇకపై కేవలం టెక్నాలజీ హబ్ మాత్రమే కాకుండా, ప్రపంచానికి అవసరమైన సురక్షితమైన, బాధ్యతాయుతమైన ఏఐ ఉత్పత్తులు రూపొందే కేంద్రంగా ఎదుగుతోందన్నారు. ఐటీ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ అత్యంత నమ్మకమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఇన్నోవేషన్ వాతావరణాన్ని నిర్మించిందన్నారు. హైదరాబాద్‌లో కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ డీప్‌టెక్ ఎకోసిస్టమ్‌కు మరో బలమైన స్తంభంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోవాసెంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సి.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, ఏజెంటిక్ ఏఐ వ్యాపార రంగాన్ని పూర్తిగా మార్చే శక్తిగా అవతరించుతోందన్నారు. సంస్థల కోసం ప్రయోగాల దశ నుంచి వ్యాపార ప్రయోజనాల దశ వరకు ఏఐ పరిష్కారాలను భద్రంగా, స్కేల్‌లో అమలు చేయడానికి ఈ కేంద్రం సహకరిస్తుందన్నారు. క్లిష్టమైన వ్యాపార నిర్ణయాలను ఆటోమేట్ చేయడం, ఏఐ ఏజెంట్లను సంస్థల నిర్మాణంలో భాగం చేయడమే తమ దృష్టి అని వివరించారు. ఈ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా పైలట్ ప్రాజెక్టుల నుంచి పూర్తి స్థాయి అమలుకు వేగంగా మారేందుకు సంస్థలకు అవకాశం లభించనుందని నిర్వాహకులు తెలిపారు. గవర్నెన్స్, భద్రత, కంప్లయన్స్ అంశాలను పాటిస్తూ, పరిశ్రమలకు అనుకూలమైన డొమైన్ అవగాహనతో కూడిన ఏఐ పరిష్కారాలను అందించడం ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ కేంద్రంగా నిలిపే దిశగా మరో ముందడుగు పడినట్లుగా భావిస్తున్నారు.

## ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి : గుబ్బల లక్ష్మీనారాయణ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నవంబర్ 30న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్ నగర్‌లో ఓ ప్రైవేటు పాఠశాలలో నర్సరీ విద్యార్థిని పట్ల ఆయా అమానవీయంగా ప్రవర్తించింది. పాఠశాల ముగిసిన తర్వాత చిన్నారిని ఆయా కాలుతో తొక్కుతూ కర్కశంగా కొట్టింది. ఈ ఘటనను పాఠశాల పక్కనున్న భవనంపై నుంచి ఓ యువకుడు వీడియో తీయగా, అది స్థానికంగా వైరల్ అయ్యింది. ఈ వీడియో ఆధారంగా బాలిక తల్లిదండ్రులు ఆయాపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బాలికను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన సీనియర్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ రానున్న రోజుల్లో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినత పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల్ షాపూర్ నగర్ ప్రాంతంలో పూర్ణిమ స్కూల్ లో జరిగినటువంటి సంఘటన ఒక చిన్నారిపై ఆయమ్మ కిరాతకంగా ఆ అమ్మాయిని హింసించడం జరిగింది. ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య ప్రాధాన్యమైనది కాబట్టి ప్రతి తల్లిదండ్రులు దీని మీద శ్రద్ధ చూపించడం జరుగుతుంది దీన్ని ఆసరాగా తీసుకొని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అధిక సంఖ్యలో డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది. దీనిపై ప్రత్యేక కమిటీ వేయాలని, దీని మీద ప్రతిసారి నెలకొకసారి ప్రైవేట్ స్కూలు యజమాన్యాలపై దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సాయిరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపాలి

● ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దని అధికారులకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత ఆదేశం ● జీహెచ్ఎంసీ వ్యాప్తంగా వెల్లువెత్తిన వినతులు.. మొత్తం 219 ఆర్జీలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజా సమస్యల పరిష్కార వేదికైన 'ప్రజావాణి'లో ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కారం చూపాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని స్వయంగా ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారని, వాటి పరిష్కారంలో అలసత్వం వహించవద్దని సూచించారు. సంబంధిత విభాగాల అధికారులు ఫిర్యాదుల స్థితిగతులను సమీక్షించుకుంటూ బాధితులకు న్యాయం చేయాలన్నారు. సోమవారం ఒక్కరోజే జీహెచ్ఎంసీ వ్యాప్తంగా మొత్తం 219 ఫిర్యాదులు అందాయి. ఇందులో ప్రధాన కార్యాలయంలో 69 ఆర్జీలు రాగా, మిగిలిన ఆరు జోన్ల పరిధిలో కలిపి 150 ఆర్జీలు వచ్చాయి. జోన్ల వారీగా చూస్తే కూకట్‌పల్లి జోన్ నుండి అత్యధికంగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రధాన కార్యాలయం: 69, కూకట్‌పల్లి జోన్: 60, ఎల్బీనగర్ జోన్: 32, సికింద్రాబాద్ జోన్: 26, శేరిలింగంపల్లి జోన్: 22, చార్మినార్ జోన్: 8, ఖైరతాబాద్ జోన్: 2 ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, రఘు ప్రసాద్, సుభద్రాదేవి, సత్యనారాయణ, మంగతాయారు, చీఫ్ ఇంజనీర్లు (సీఈ) రత్నాకర్, నిత్యానంద (హౌసింగ్), అడిషనల్ సీసీపీలు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన




హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సోమవారం కాలేజ్ నుంచి మదర్ డైరీ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాలేజీలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు ఏర్పాటు చేయగా, వృక్షశాస్త్ర అధ్యాపకుడు ఆర్. యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, సోకే విధానం, అనర్థాల గురించి వివరించారు. ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ మధు, అకాడమీ కోఆర్డినేటర్ నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు యాదగిరిరెడ్డి, శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ ధనరాజ్, ఫిజికల్ డైరెక్టర్ అనిత, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి దేవాలయం – వనస్థలిపురం భక్త సమాజం వారి సహకారంతో గీతా సారం ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, వనస్థలిపురం భక్త సమాజం వారి సహకారంతో గీతా జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం అన్నమరాజు ప్రభాకర్రావుచే గీతాసారం ప్రవచనం భగవద్గీత అభిమానుల భక్తుల సమూహం మధ్య ప్రారంభమైంది. ప్రారంభానికి ముందు దేవాలయ అధ్యక్షులు వేముల జయరాములు, తాతాజీ, బొడ్ల మల్లికార్జున్, తాతయ్య, తదితర కార్యవరకార సభ్యులు ప్రవచన కర్తను పూలమాలతో, కండువాతో సత్కరించి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభింప చేశారు. గీతా సారాన్ని ఆత్మ పరమాత్మ స్వరూపాన్ని అందరికి అర్థం అయ్యే తేలికైన భాషలో విశ్లేషించి వివరించి ప్రవచన కర్త ప్రభాకర్‌రావు ప్రవచనాన్ని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జయరాములు, ప్రధాన కార్యదర్శి అల్లాడి లక్ష్మినారాయణ, కోశాధికారి గుంత వెంకటస్వామి, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్‌విఆర్‌కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు, భక్తులు పాల్గొన్నారు.

### బ్రిడ్జి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సుభాష్ నగర్ పైప్లైన్ రోడ్డులో నూతనంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దాదాపు 56 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈఈ వెంకట రమణ, ఏఈఈ శోభన్ జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరథి జూనియర్ కాలేజీలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

కొంపల్లి మేజర్ న్యూస్ : చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కాలేజీలో సోమవారం విద్యార్థుల ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొన్ని సంస్కృత శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనలు మనిషి చేయవలసిన కార్యాలను స్పష్టంగా తెలియజేస్తాయని, కర్మను ఫలాపేక్ష లేకుండా నిర్వర్తించాలి అనే సారాంశాన్ని పలు శ్లోకాల ద్వారా గ్రహించినట్లు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భగవద్గీత మనిషి జీవన విధానాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత గ్రంథం అని, జీవితం ఎలా మెలగాలో దీనిలోని బోధనలు స్పష్టంగా తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కే. రామకృష్ణ, జి. రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సైబరాబాద్‌లో న్యూఇయర్ ఈవెంట్లకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

### సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి



చందానగర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రాబోయే నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని డిసెంబర్ 31, 2025 న వివిధ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు నిర్వహించదలచిన కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు అనుమతులు తప్పనిసరి అని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ఈవెంట్స్ నిర్వహించ దలచిన నిర్వాహకులు 21.12.2025 లోపు తప్పనిసరిగా cybpms.telangana.gov.ఇన్ వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. టికెట్‌తో జరిగే న్యూ ఇయర్ ఈవెంట్లకు కమర్షియల్ / టికెటెడ్ ఈవెంట్స్ ఫారం, టికెట్ లేని ఈవెంట్లకు నాన్ కమర్షియల్ / నాన్ టికెట్ ఈవెంట్స్ ఫారంను ఎంపిక చేసుకోవాలి. 21.12.2025 తర్వాత సమర్పించిన దరఖాస్తును ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణలోకి తీసుకోరని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తమ ఈవెంట్లను చట్టబద్ధంగా, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని నిర్వహించాలని సూచించారు.

# ఓయూలో పోలీసు కిష్టయ్య వర్ధంతి




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీలో ఈ కార్యక్రమ%శీ%ను డా:నిజ్జన రమేష్ ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్ లు నిర్వహించడం జరిగింది. కానిస్టేబుల్ కిష్టయ్య 16వ వర్ధ%శీ%తి నిర్వహించడం జరిగింది. అర్ట్స్ కాలేజి ప్రాంగణం కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం కు గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యా నాయక్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఉద్యోగుల సంగం నాయకులు కారం రవీందర్ రెడ్డి,ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్, ప్రొఫెసర్ రామయ్య షేఫర్డ్ లు హాజరై మాట్లాడటం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో సీమంధ్ర పోలీస్ లు ఒత్తిడి తట్టుకోలేక ఒక వైపు తెలంగాణ ఉద్యమం జరుగుతున్న సందర్భంలో కామారెడ్డి జిల్లా కేంద్రం లో టవర్ ఎక్కి సర్వీస్ రివల్వర్ తో కాల్చుకొని చనిపోయారన్నారు. కుటుంబ సభ్యులు ఎంత వద్దు అని వారించిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యం అని బావించి డిసెంబర్ 1 న చనిపోయారు తెలంగాణ ఉద్యమం లో ముందు చనిపోయిన వ్యక్తి కానిస్టేబుల్ కిష్టయ్య అందుకే తొలి అమర వీరుడు గా చరిత్ర పుటలలోకి ఎక్కారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం రాబోయే రోజులలో కార్యక్రమం లు జరుగలని అన్నారు ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాలు భూమి ని ఇవ్వాలని కోరారు అమరుల కుటుంబాలకు న్యాయ%శీ% జరుగాలి, విగ్రహాలు టాంక్ బండ్ పై పెట్టాలి యూనివర్సిటీ లో పేరుక పోయిన సమస్యలు పరిష్కారం జరుగలని అన్నారు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన లో న్యాయం జరుగాలని కోరారు. ఈ కార్యక్రమం కు నివాళులు అర్పించిన దానిలో జూలు నాగేశ్వర్, క్రిష్ణ కిషోర్, కేతురి వెంకటేష్, రాస వెంకటే ముదిరాజ్, బీసీ ఉద్యమ వేదిక అధ్యక్షులు దేశగాని సాంబశివ గౌడ్, తోట్ల స్వామి యాదవ్,ప్రొఫెసర్ దినేష్,గుండ్ల పల్లి శ్రీనివాస్, మద్దెల సంతోష్ ముదిరాజ్, జంపాల రాజేష్, సీనియర్ జర్నలిస్ట్ బాల్ రామ్ ముదిరాజ్, అనిత ముదిరాజ్, టిఆర్ఎస్వి నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, వినోద్ ముదిరాజ్,పిట్ల నగేష్ ముదిరాజ్, భీమా లక్ష్మణ్ ముదిరాజ్, కొట్టాల యాదగిరి, ఈటల భద్రయ్య, తెలంగాణ సంపత్, బొల్లా కర్ణాకర్, రాజు ముదిరాజ్, దీపిక ముదిరాజ్, శ్రీకాంత్ రజక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మెడికో పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లోజు సత్యనారాయణ చారి





హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణమే ధ్యేయంగా పనిచేస్తామని నీట్, మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లోజు సత్యనారాయణ చారి అన్నారు. నాగోల్ లోనే పల్లవి ఇంజనీ రింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం, జిల్లాల కార్యవర్గాల ఎంపిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షునిగా మల్లోజు సత్యనారాయణ చారి ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి కమలాకర్ రావు ఉపాధ్యక్షులుగా పొడిశెట్టి రమేష్ కుమార్, బొద్దుపల్లి అంజయ్య సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సంయుక్త కార్యదర్శులుగా టీ రత్న ప్రసాద్ గునుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, నాగేందర్, యాదగిరి కోశాధికారిగా రవికుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె. శ్రీధర్ రావు ప్రచార కార్యదర్శిగా కే వెంకట్రావు కార్యదర్శిగా గడ్డం స్వప్న ముఖ్య సలహాదారులుగా జైపాల్ లాండే, పి శ్రీనివాస రావు, న్యాయ సలహాదారుడులుగా చెవ్విట్ల, ఈసీ సభ్యులుగా రవీంద్రరెడ్డి, నరహరి, దయానంద్, రవికుమార్ ని రాష్ట్రస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చారి మాట్లాడుతూ వైద్య విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని,ఈ అడ్మిషన్ల ప్రక్రియలో మా అసోసియేషన్ ఎన్నో సహాయ సహకారాలకు అందడం జరిగిందని, అలాగే వైద్య విద్యార్థులు ఎలాంటి సమస్యలు వచ్చిన స్పందించే విధంగా ఉమ్మడి పది జిల్లాలలో ఇన్చార్జి లను నియమించడం జరిగిందన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని కళాశాలలో ర్యాగింగ్ భూతం విపరీతంగా ఉంది అని మా దృష్టికి వచ్చిందని. ఈ ర్యాగింగ్ ను అరికట్టడానికి రాష్ట్ర కార్యవర్గం, జిల్లాలు ఇన్చార్జిలను నియమించడం జరిగిందన్నారు.

# అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : దుండిగల్ మెయిన్ రోడ్, కైసర్ నగర్ వెళ్లే రహదారి వద్ద ఉన్న సర్వే నంబర్లు 350, 351 ప్రాంతంలో ఆక్సిజన్ హోమ్స్ అపార్ట్మెంట్ సెట్బ్యాక్ ప్రాంతంలో ఎలాంటి మున్సిపల్, హెచ్ఎండీఏ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, అపార్ట్మెంట్ కు కేటాయించిన సెట్బ్యాక్ స్థలం, ఫుట్పాత్, కైసర్ నగర్ రోడ్ బఫర్ జోన్ను ఆక్రమించి దాదాపు 12 పెద్ద షెడ్లను నిర్మించడం జరిగిందని ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల బాచుపల్లి నుండి దుండిగల్ వైపు, దుండిగల్ నుండి కైసర్ నగర్ వైపు వచ్చే వాహనాలకు జంక్షన్ వద్దనే భారీ ట్రాఫిక్ సమస్యలు సృష్టించే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈ అక్రమ షెడ్లలో లిక్కర్ మార్ట్ అనే వైన్ షాప్ను ఏర్పాటు చేయడం వల్ల ఉదయం, సాయంత్రం సమయంలో హైవే, కైసర్ నగర్ వైపు వచ్చే ప్రజలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రహదారిపైనే వాహనాలు పార్క్ చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంత పెద్ద స్థాయిలో 12 షెడ్లను అక్రమంగా నిర్మిస్తున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఎవరి సహకారంతో ఇవి సాగుతున్నాయని ప్రశ్నించారు. ఆక్సిజన్ హోమ్స్ సెట్బ్యాక్ స్థలంలో అక్రమంగా నిర్మించిన 12 భారీ షెడ్లు వెంటనే కూల్చివేయాలని, ఫుట్పాత్, రోడ్డుకు సంబంధించిన బఫర్ జోన్ ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగేలా సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి, పులి బలరాం, చందు, శ్యామ్, దేవర రమేష్, అరుణ్ రావు, రాము, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఇన్చార్జిగా నియమితులైన డాక్టర్ కొరడాల నరేష్‌కి అభినందనల వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జిగా డాక్టర్ కొరడాల నరేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. సోమవారం బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి సంబంధించిన పలువురు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ నరేష్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లంగటి నరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కేశవ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శులు దుర్గాప్రసాద్, మణి భూషణ్, జిల్లా కోశాధికారి కృష్ణంరాజు, సీనియర్ నాయకులు వీరయ్య చారి, నర్సింగరావు, నవీన్ గౌడ్, గోపాల్ రావు శేషయ్య, హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశి రెడ్డి, కూకట్పల్లి పార్ట్ వన్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు సంధ్య, రజిని, కూకట్పల్లి పార్ట్ వన్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మురళి కృష్ణ పటేల్, యువ మోర్చా అధ్యక్షులు రవికుమార్ యాదవ్, అవినాష్ పటేల్, యశ్వంత్, గిరీష్, వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రిపన్ రాజు, కొట్టె వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలోని డివిఎల్ అండ్ ఏ.ఆర్.టి. సెంటర్లో ఘనంగా వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ-అవగాహన కార్యక్రమం






అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: వరల్డ్ ఎయిడ్స్ డే ను పురస్కరించుకుని సోమవారం ఉస్మానియా ఆసుపత్రిలోగల డిపార్టుమెంట్ ఆఫ్ డివిఎల్ అండ్ ఏఆర్‌టి సెంటర్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే అవేర్‌నెస్ కార్యక్రమం ,అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ పాల్గొని ప్రసంగిస్తూ ఎయిడ్స్ వ్యాధి,హెచ్‌ఐవిపట్ల అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ అవగాహన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డివిఎల్ హెచ్.ఓ.డి. డా. భూమేష్ కుమార్ కటకం,ఆర్థో హెచ్.ఓ.డి.డా. రాంకిషన్, జనరల్ మెడిసిన్ హెచ్.ఓ.డి. డా. ప్రేమ్‌సాగర్‌కూడా పాల్గొని హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధి గురించి క్లుప్తంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్టీపుల్ డిపార్టుమెంట్‌లు,ఫ్యాకల్టీ,పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్టూడెంట్లు, నర్సింగ్ స్టాఫ్,ఏఆర్‌టి టీమ్,ఎన్.జి.ఓ.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన సీనియర్ సిటిజన్స్



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో సీనియర్ సిటిజన్స్ కు భవనం ఏర్పాటు చేయాలని సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ లతో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన సీనియర్ సిటిజన్స్ సభ్యులు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ కు భవనాని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. దీంతోపాటు కార్పొరేషన్ పరిధిలో జలమండలి అధికారులు నీటి బిల్లులను అధికంగా వేయడం వలన వాటిని కట్టలేకపోతున్నామని నీటి బిల్లులలో సగం వరకు తగ్గించే విధంగా ఉన్నత అధికారులకు సూచించాలని ఎమ్మెల్యేను కోరామని వెల్లడించారు. దీంతోపాటు కిస్మత్పూర్ లో రాష్ట్ర ప్రభుత్వం 155 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన చేసుకొని ఐటీ పార్కుకి సన్నద్ధమైందని అన్నారు. అందులో నుండి కొంత స్థలం లో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ సమస్యలను విన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి అన్నింటి పైన అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు శివరామరెడ్డి, ఆనంద్ రెడ్డి, కామేశ్వరరావు, కృష్ణారావు, మల్లన్న, శ్యాములు గౌడ్, జానకి రాములు, ఎన్. రామలింగం, బాపిరెడ్డి ,రాజవర్ధన్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శుచి శుభ్రత పాటిస్తూ వినియోగదారులను ఆకర్షించాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




గాజులరామారం మేజర్ న్యూస్ : మాంసాహార ప్రియులు చాలా మంది చికెన్ అంటే ఎంతో ఇష్టంగా తింటుంటారని, చికెన్ ఇష్టపడిన మాంసాహార ప్రియులు ఉండరంటే అతిశయోక్తి కాదని అలాంటి వారికీ నాణ్యతతో, శుచి శుభ్రత పాటిస్తూ వినియోగదారులను ఆకర్షించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం 125 గాజుల రామారావు డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండ శివ సాయి హిల్స్ నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ చికెన్ సెంటర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయి, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, నాగేష్, సుంకరి చందు, రాములు గౌడ్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, చంద్రశేఖర్ గౌడ్, బోయిని మహేష్, ప్రసాద్, షేక్ జునైద్, గౌస్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ఎంపిపి పంతూనాయక్ సేవలు మరువలేనివి

## పంతూనాయక్ వర్ధంతిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): ఉమ్మడి ఆమనగల్లు మండలాభివృద్ధికి, గిరిజనుల అభ్యున్నతికి దివంగత మాజీ ఎంపిపి రామావత్ పంతూనాయక్ చేసిన సేవలు మరువలేనివని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొనియాడారు. మైసిగండి ఆలయానికి దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేక గర్తింపు తేవడంలో పంతూనాయక్ కృషి ఎంతో వుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మైసిగండిలో దివంగత మాజీ ఎంపిపి పంతూనాయక్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంతూనాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైసిగండి ఆలయ ఫౌండర్‌ట్రస్టీ లక్ష్మీసిరోలీ, తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, నాయకులు అరుణ్ కుమార్ శ్రీనివాస్‌గౌడ్, , అమృనాయక్, తులసిరామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బిచ్య నాయక్, బిఖ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.